వేంపల్లి గ్రామపంచాయితీ అక్రమాలపై విచారణ చేపట్టాలి: బీజేపీ

విశాలాంధ్ర-వేంపల్లె: సీఎం జగన్ ప్రాతినిధ్యం వహిస్తున్న వేంపల్లె గ్రామ పంచాయతీలో చోటు చేసుకున్న అక్రమాలపై జిల్లా ఉన్నతాధి కారులు విచారణ చేపట్టాలని బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గాలి హరిప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పంచాయితీ ఈవోగా బాధ్యతలు చేపట్టి 11నెలలు గడుస్తున్నా ఇంతవరకు పంచాయితీ పాలక మండలి సమావేశం నిర్వ హించకపోవడం దారుణమన్నారు అదేవిధంగా పంచాయితీ ఆఫీస్ లో పన్నులు వసూలు చేసెందుకు ప్రభుత్వ బిల్ కలెక్టర్ ఉండగా ఆమెను పక్కన పెట్టి తాత్కాలిక సిబ్బందితో పన్నులు వసూలు చేయించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.రోడ్ల విస్తరణ జరుగుతున్నదనే నెపంతో ప్రధాన రోడ్లపై ఏనాడు కనీసం దుమ్ము పోవడానికి బ్రష్ కూడా కొట్టెంచలేదన్నారు. ప్రజలచేత ముక్కు పిండి పన్నులు వసూలు చేయడంలో ఉన్న శ్రద్ధ మౌలిక వసుతల మీద ఉంచక పోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. ఒక పంచాయితీ పరిధిలో ఆరు అంతస్తుల భవనం నిర్మించకోవడానికి ఎలా అనుమతులు ఇస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఇంటి పన్నులో పేరు మార్చాలని వస్తే నామమాత్ర రుసుము తీసుకుని పేరు మార్చకుండా వేలకువేలు డబ్బులు డిమాండ్ చేస్తారు అయినా పేరు మారుస్తారా అంటే అదీ లేదు , ప్లాన్ అప్రూవల్ చేయాలంటే ఎంత డబ్బు చెల్లించమంటే అంత చెల్లిస్తేనే లేకపోతే పని జరగదన్నారు గ్రామ రాజ్యం తోనే రామ రాజ్యం సాధ్యమౌతుందని చెప్పి జిల్లాలోనే వేంపల్లె గ్రామ పంచాయితీని అభి వృద్ధి చేస్తామని ఇంతవరకు వార్డు సభ్యులతో సమావేశం నిర్వహించక పోవడం విడ్డూరంగా ఉన్నారు. ప్రజలను ఇబ్బంది పెడుతున్న ఆవులపై ఇంత వరకు ఆవుల నియంత్రణ లేదన్నారు. బినామీ వ్యక్తులతో పనులు చేయించి బిల్లులు వసూలు చేసుకున్నారని ఆరోపించారు కావున జిల్లా పంచాయితీ అధికారులు వెంపల్లె గ్రామ పంచాయితీ కార్యాలయం లోని సమస్యలు,అక్రమాల పై దృష్టి సారించాలని బీజేపీ పార్టీ డిమాండ్ చేస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పి సుస్మా ,మహేశ్వరి ,బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్ సునీల్ కుమార్ పాల్గొన్నారు.

కనిపించని ఏరువాక పౌర్ణమి వేడుకలు

విశాలాంధ్ర-కడప: ఒకప్పుడు ఎంతో ప్రాధాన్యత సంతరించుకున్న ఏరువాక పౌర్ణమి వేడుకలు నేడు మచ్చుకైనా కనిపించలేదు. ముఖ్యంగా ఏరువాక పౌర్ణమిని రైతుల పండుగగా భావిస్తారు. ఏరు అంటే నాగలి అని వాక సాగించడం కలిపి ఏరువాక అని పిలుస్తారు. జేష్ట శుద్ధ పౌర్ణమి రోజున రైతులు, కార్మికులు, కర్షకులు ఎంతో ఈ పౌర్ణమి వేడుకలను జరుపుకోవడం ఆనవాయితీ. ఇదే రోజున వ్యవసాయ పనిముట్లను భక్తిశ్రద్దలతో అలంకరించి వాటికి పూజలు నిర్వహిస్తారు. వర్ష రుతువు ప్రారంభంలో వచ్చే ఈ పండుగ వేళ దుక్కులకు ప్రాధాన్యతనిస్తారు. విష్ణుపురాణం, బౌద్ధజాతక కథల్లో ఈ పండుగకు సంబంధించిన ప్రస్తావన ఉందని పెద్దలు చెబుతున్నారు. పూర్వపు కపివస్తు నగరంలో శుద్దోధన మహారాజు రైతులకు బంగారు నాగళ్లను బహూకరించినట్లు కథ వాడుకలో ఉంది. హలకర్మ పేరిట అరకపూజ, మేదిని ఉత్సవం పేరిట భూమిపూజ, వృష సౌభాగ్యం పేరిట పశువుల పూజ నిర్వహించడం ఈ పండుగ విశిష్టతకు అద్దంపడుతుంది. మెతుకుపెట్టి జాతికిబతుకునిచ్చే రైతే దేశానికి రాజు అని పిలవడం ఇక్కడ నుంచే ప్రారంభమైందని పెద్దలు చెబుతున్నారు. దీని బట్టి చూస్తే దేశ సౌభాగ్యానికి రైతులు పునాదిరాళ్లు అంటారు. రైతులేనిదే రాజ్యంలేదు అంటూ మహానుభావులు ఎంతో మంది వారి మనసులో మాటను వ్యక్తీకరించారు. నేటి నవీనయుగంలో రైతు ఏడ్చిన రాజ్యం ఎప్పుడూ బాగుపడదని కూడా మేధావులు చెబుతుంటారు. ఎంతో ప్రాచుర్యం పొందిన ఏరువాక పౌర్ణమి వంటి వేడుకలు కాలగమనంలో కనుమరుగైపోవడం మన దురదృష్టకరం. ప్రాచీన సంస్కృతీ సంప్రదాయాలను ప్రతిబింబించే ఇలాంటి వేడుకలు పునరావృతమయ్యేందుకు కృషి చేస్తారని ఆశిద్దాం.

మటన్ ధరల తగ్గింపుపై హర్షం

విశాలాంధ్ర-కడప: పులివెందుల పట్టణంలో మటన్ ధరల తగ్గింపుపై పట్టణ ప్రజలు హర్షం వ్యక్తంచేశారు. ఇటీవల కాలంలో పట్టణంలో మటన్ కిలో రూ.800ల నుంచి రూ.900ల వరకు వ్యాపారులు విక్రయిస్తున్నారు. పెంచిన ధరలు సామాన్యులకు రుచింపలేదు. ఈ విషయమై పలువురు ఫిర్యాదులు చేసిన నేపథ్యంలో మున్సిపల్ పాలక వర్గం స్పందించింది. మటన్ ధరలు అదుపులోకి తీసుకొచ్చేందుకు పాలకవర్గం చేసిన కృషి ఫలించింది. ఈ నేపథ్యంలో మటన్ క్రమ విక్రయాలపై వ్యాపారులతో పాలకవర్గం సమావేశమైంది. ఇందుకు వ్యాపారులు కూడా స్పందించారు. ఈ క్రమంలో పట్టణ పరిధిలోని రాణితోపు ఎదురుగా ఫిష్ ఆంధ్రా వద్ద మటన్ దుకాణాన్ని వైసీపీ మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ డాక్టరు వరప్రసాద్ చేతుల మీదుగా ప్రారంభించారు. కిలో రూ.700ల చొప్పున అదీ కూడా నాణ్యమైన మాంసాన్ని విక్రయించేలా వారు వ్యాపారులకు సూచించారు. వెటర్నరీ వైద్యులు ధ్రువీకరించిన తర్వాత మటన్ విక్రయిస్తారని పాలకవర్గ సభ్యులు ఈ సందర్భంగా వెల్లడించారు. మటన్ ధరలు తగ్గించినట్లుగానే చికెన్ ధరలు కూడా అదుపులోకి తీసుకురావాలని పాలక వర్గ సభ్యులను స్థానికులు కోరుతున్నారు. ఇందుకు పాలకవర్గం కూడా స్పందిస్తుందని ఆశిద్దాం.

ఏకగ్రీవంగా అన్నమయ్య జిల్లా ఐటా నూతన కార్యవర్గ ఎన్నిక

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ఐటా జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం కోసం ఆదివారం జరిగిన ఎన్నికలకు పరిశీలకులుగా ఐటా రాష్ట్ర అధ్యక్షులు ఎస్.అబ్దుల్ రజాక్, జాతీయ కార్యదర్శి ఎస్.షాకీర్ హుస్సేన్, కడప జిల్లా అధ్యక్షులు ఎస్.నజీర్ బాష హాజరైనారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ భారతదేశంలో ఏకైక జాతీయ ఉపాధ్యాయ సంఘం ఐటా అని, ఇది ఉపాధ్యాయుల హక్కుల గురించే కాదు బాధ్యతల గురించి కూడా ఉపాధ్యాయులకు పదే పదే గుర్తు చేసే సంఘమని తెలియజేసారు. అదే విధంగా ఎప్పుడైతే ఉపాధ్యాయులు తమ విధులను సక్రమంగా నిర్వహిస్తారో అప్పుడే వారు ఆదర్శ ఉపాధ్యాయులు అవుతారని జాతీయ కార్యదర్శి తెలియజేసారు. జిల్లా నలుమూలల నుండి హాజరైనటువంటి ఉపాధ్యాయులు పి.లియాఖత్ అలి ఖాన్ ని జిల్లా అధ్యక్షునిగా, ముజీబ్ హుస్సేన్ ని జిల్లా కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. అదే విధంగా గౌరవ అధ్యక్షునిగా షకీల్ అహమ్మద్ గారు, ఉపాధ్యక్షులుగా అజమతుల్లాహ్, డా.సయ్యద్ రోషన్ జమీర్, జాయింట్ సెక్రటరీలుగా ఖలందర్ బాష, యస్.నౌషాద్ బాష, కోశాధికారిగా పీర్ బాష ఎన్నికైయ్యారు.

పిచ్చుకగూళ్లను తలపిస్తున్న జగనన్న ఇళ్లు

విశాలాంధ్ర-వేంపల్లె: వైసీపీ ప్రభుత్వం చేపట్టిన జగనన్న ఇళ్లు పిచ్చుకగూళ్లను తలపిస్తున్నాయని కాంగ్రెస్‌పార్టీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి వ్యాఖ్యానించా రు. వేంపల్లె పంచా యతీ పరిధిలోని జగనన్నకాలనీని ఆదివారం ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వ హయాంలో పేదలందరికీ ఇళ్లను నిర్మించడం 20సూత్రా అమలు కార్యక్రమంలో ఒకటన్నారు. కాంగ్రెస్‌పాలనలో రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 60లక్షల మంది పేదలకు ఇళ్లు ఏర్పాటు చేశారన్నారు. కానీ అదే ఇళ్ల నిర్మాణం వైసీపీ పాలనలో నత్తనడక నడుస్తున్నాయని విమర్శించారు. ముఖ్యమంత్రి జగన్ సొంత జిల్లాలలోనే ఇళ్ల నిర్మాణం నత్తనడకన సాగడం విడ్డూరంగా ఉందన్నారు. పులివెందుల నియోజకవర్గంలో 18996 ఇళ్లు మంజూరుకాగా కేవలం 3289 ఇళ్లు మాత్రమే పూర్తయ్యాయన్నారు. జిల్లా వ్యాప్తంగా 96369 ఇళ్లు మంజూరుకాగా 18996 ఇళ్లు మాత్రమే పూర్తయ్యాయని ఆరోపించారు.కాగా గృహ నిర్మాణ విషయంలో దళారుల ప్రమేయంతో కొంత మంది పేదలు తీవ్రంగా నష్టపోయారన్నారు. ఇళ్లు నిర్మిస్తామంటూ కొంత మంది అమాయక పేదల నుంచి లక్షలాది రూపాయలు వసూలు చేసి చివరకు ఒక్క ఇల్లు కూడా నిర్మించకుండా మోసం చేశారని ధ్వజమెత్తారు. ఇళ్లు నిర్మించుకోకపోతే మంజూరైన ఇళ్లను రద్దుచేస్తామంటూ మరోవైపు లబ్దిదారులను బెదిరించారని ఆరోపించారు. ఇకపోతే గ్రామీణ ప్రాంతాలల్లో ఒకటిన్నర సెంటు, పట్టణాలల్లో సెంటు స్థలంలో ఇళ్లను నిర్మించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇలాంటి ఇళ్లను చూస్తే పిచ్చుక గూళ్లను తలపిస్తున్నాయని చెప్పవచ్చు. కాగా ఇంటి ధరను రూ.1.80లక్షల నుంచి రూ.5లక్షల వరకు పెంచాలని కాంగ్రెస్‌పార్టీ డిమాండ్ చేస్తున్నట్లు తులసిరెడ్డి వెల్లడించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అమర్‌నాథరెడ్డి, నరసింహారెడ్డి, రామకృష్ణ, బద్రి, నాగార్జున, వినయ్, రవి, బద్రి, నామా తదితరులు పాల్గొన్నారు.

కడపలో టిడిపి నిరసన ర్యాలీ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కమలాపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీలో నిజాయితీగా పార్టీ జెండా మోస్తున్న కార్యకర్తలపై వైకాపా నాయకులు తీవ్రస్థాయిలో దాడి చేసి, హత్యాయత్నానికి పాల్పడిన తెలుగుదేశం పార్టీ నాయకులు పట్టించుకోరా అని టిడిపి రాష్ట్ర మాజీ కార్యదర్శి కాశీభట్ల సాయినాథ్ శర్మ సూటిగా ప్రశ్నించారు. ఆదివారం శ్రీ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న జంగంపల్లె జనార్దన్ రెడ్డిని సాయినాథ శర్మ పరామర్శించారు. అనంతరం టిడిపి కార్యకర్త జంగంపల్లి జనార్దన్ రెడ్డిపై వైకాపా నాయకుల దాడిని నిరసిస్తూ కమలాపురం నియోజకవర్గ టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి హాస్పిటల్ నుండి ఎన్టీఆర్ కూడలి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో నారా లోకేష్ పాదయాత్ర కొనసాగుతున్నప్పటికీ, వైకాపా శ్రేణులు టిడిపి కార్యకర్తలపై దాడులు చేసి హతమార్చే ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ జిల్లాలో తెలుగుదేశం నాయకుల్లో ఏమాత్రం స్పందన లేకపోవడం బాధాకరమన్నారు. నాయకులుగా చెప్పుకుంటున్న నాయకులు పట్టించుకోని పరిస్థితి ఏర్పడిందన్నారు. వైకాపా మూకల దాడిలో జంగంపల్లి టిడిపి కార్యకర్త కల్లూరు జనార్దన్ రెడ్డి గాయాలతో ఆసుపత్రి పాలైతే, పరామర్శించే నాయకులే లేరన్నారు. కేసులు పెట్టిన, దాడులు చేసిన భయపడని కార్యకర్తల నిరాదరణ ఆవేదనను లోకేష్ దృష్టికి తీసుకెళ్లడానికే ర్యాలీ నిర్వహించామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వంలో అంతా దోపిడి
పేదల బియ్యం పక్కదారి:మాజీ ఎమ్మెల్యే వరద

విశాలాంధ్ర- ప్రొద్దుటూరు: ఈ దోపిడి ప్రభుత్వంలో అంతా అవినీతి పరమై దోపిడీకి పాల్పడుతు న్నారని, పేదలకు ఇవ్వాల్సిన బియ్యాని పందికొక్కుల్లా అమ్ముకు తింటున్నారని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి విమర్శించారు. ఆదివారం నెహ్రూ రోడ్డులోని తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆశయం ఏమైందని ప్రశ్నించారు. ఇంటి దగ్గరికే రేషన్ అని చెబుతూ మరో పక్క ఆ పార్టీలోని ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే అవినీతి అక్రమాలు పెరిగిపోతుంటే ముఖ్యమంత్రి నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం ఏమిటని ప్రశ్నించారు. ఏఏ నియోజికవర్గాల్లో ఏమి జరిగేది ఇంటలిజెన్స్ రిపోర్టు తెప్పించుకుంటూనే తాను తింటున్నప్పుడు ఎమ్మెల్యేలు తినడంలో తప్పు లేదన్న చందాన వ్యవహరిస్తున్నారని అన్నారు. 40మంది డీలర్లతో సంతకాలు పెట్టించి గోడౌన్ నుండే బియ్యం బయటికి పంపుతుంటే తహసీల్దార్ మరియు అధికారులు ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. గత 4, 5 నెలలుగా ఈ తంతు జరుగుతా ఉంటే తహసీల్దార్ చూసి చూడనట్లు ఉండటం వెనుక ఆంతర్యం ఏమిటని అన్నారు. అవినీతి అక్రమాలకు ప్రోత్సహిస్తూ దాదాపు రూ.4కోట్లు తహసీల్దార్ సంపాదించారని ఆరోపించారు. తహసీల్దార్ ను బదిలీ చేయకుండా ఇక్కడ పెట్టుకొని అవినీతి సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేసుకుంటున్నారని ఇంతకంటే దిగజారుడు తనం ఉందా అని అన్నారు. రైతులకు చెందిన భూములు సైతం మార్పు చేస్తున్నారని వేరే వారి పేర్లతో ఆ భూములను మార్పు చేస్తున్నారన్నారు. ఈ ప్రభుత్వంలోని పెద్దలు విశాఖ పట్నంలో ల్యాండ్ మరియు శ్యాండ్ మాఫియాకు పాల్పడుతూ పేదలకు చెందిన స్థలాలను బలవంతంగా రాయించుకుంటున్నారని అన్నారు. రాజు దొంగ అయితే రాజ్యాలు అందరికి దోపిడి దొంగలుగా తయారు చేస్తారన్న చందంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పరిపాలన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఘంటసాల వెంకటేశ్వర్లు, ఎర్రన్న పాల్గొన్నారు.

జగన్ పాలనతో సంక్షోభంలో కూరుకుపోయిన రైతులు: టిడిపి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : జగన్ రెడ్డి నాలుగు సంవత్సరాల ఆరాచక పాలనలో రైతులు సంక్షోభం లో కూలిపోయారని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి కస్తూరి విశ్వనాథనాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం టిడిపి ప్రధాన కార్యాలయంలో పాత్రికేయులు సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ బావి మోటార్లకు స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేసి రైతుల మెడకు ఉరితాళ్లు బిగించారని విమర్శించారు. రైతుల వ్యవసాయ భూముల్లో ఉచితంగా బోర్లు వేయిస్తామని చెప్పి జగన్ రెడ్డి చేతులెత్తేసారని ధ్వజమెత్తారు. లాభసాటి వ్యవసాయం చంద్రబాబుకే సాధ్యమన్నారు. మహానాడు వేదికగా అత్యంత అద్భుతమైన మేనిఫెస్టోను ప్రకటించారని కొనియాడారు. యువగళం పేరుతో పరిశ్రమలను తీసుకొచ్చి ఐదు సంవత్సరాలలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. రైతు సహాయం కింద ప్రతి రైతుకు ఏడాదికి 20వేల రూపాయలు, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి నెలకు 3000 రూపాయలు చొప్పున ఇస్తామన్నారు. కౌలు రైతుల ఆత్మహత్యల్లో ఆంధ్రప్రదేశ్ రెండో స్థానంలో ఉందన్నారు. ఎక్కువ అప్పులు ఉన్న రైతు కుటుంబాలు మొదటి స్థానంలో ఉన్నాయన్నారు. రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో జగన్ రెడ్డి ఘోర వైఫల్యం చెందారని విమర్శించారు. రైతు భరోసా పేరుతో బటన్ నొక్కి మూడు రోజులైనా చాలామంది రైతులకు డబ్బులు పడలేదన్నారు. బీసీలపై జరుగు తున్న దాడుల నివారణ కొరకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకొస్తామన్నారు. అరాచక ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు క్లస్టర్ ఇన్చార్జి నాగినేని వెంకటరమణ, గడికోట సుబ్బరాయుడు, రాజంపేట పార్లమెంటు ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు తేనేపల్లి చిన్న తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరు గారూ.. మండలంపై దృష్టి పెట్టరూ!

సమస్యలను నిర్వీర్యం చేస్తున్న అధికార యంత్రాంగం - ప్రజా సమస్యలు అధికారుల దృష్టికి వస్తే "డబ్బులే - డబ్బులు " - కలెక్టరు దృష్టి సారించాలంటున్న ప్రజలు

విశాలాంధ్ర-నందలూరు :: ప్రజా సమస్యలు అధికారుల దృష్టికి తీసుకెళ్ళితే సర్వసాధారణంగా ఎక్కడైనా పరిష్కారం చూపుతారు కాని నందలూరు మండలంలో సమస్య అధికారుల దృష్టికి వస్తే అధికార యంత్రాంగం అక్రమార్జనే ధ్యేయంగా అక్రమార్కులకు వత్తాసు పలుకుతూ డబ్బులు దండుకునే వింత పద్దతికి స్వీకారం చేపట్టడం గమనార్హం. మండలంలో ఈ మధ్య కాలంలో జరిగిన పలు ఘటనలు దీనికి బలం చేకూరుస్తున్నాయి. వివరాలలోకి వెళితే మండలంలో పలు పంచాయితీలలో వందల ఎకరాలు అన్యాక్రంతం అవ్వడం, వాటిపై పలు వర్గాలు ఒకరిపై ఒకరు ఫిర్యాదులు యిచ్చుకోవడం, కొద్దిరోజులకు అవి కనుమరుగైపోవడంతో అన్యాక్రాంతమైన భూములు ఏమైపోయాయని మండల ప్రజలు తికమక పడుతున్నారు. ఆలాగే మేజర్ పంచాయితీలోని ప్రధాన రహదారిలో కాలువలపై ఎక్కడచూసినా అక్రమ నిర్మాణాలు వెలవడం, పలుమార్లు ఇరిగేషన్ అధికారుల దృష్టికి తీసుకెళ్ళినా అప్పటికపుడు పనులను నిలుపుదల చేసి తరువాత అక్రమార్కులకు మద్దతుగా నిలవడం, జాతీయ రహదారిలో ఓ భవనానికి రెండతస్థులకు అనుమతులు యిచ్చి నాలుగు అంతస్థులు కడుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం వీటివల్ల ఇటీవల వచ్చిన వరదలలో ప్రజలు పడిన ఇక్కట్లు కూడా అధికారులకు గుర్తుకురాకపోవడం బాదాకరమని ప్రజలు వాపోతున్నారు. మండలంలోని నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామ పంచాయితీతో పాటు పలు పంచాయితీ లలో అనుమతులకు విరుద్దంగా భవనాలు నిర్మిస్తున్నా పంచాయితీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడమే కాకుండా అక్రమ నిర్మాణ యజమానులకు దిశా నిర్దేశాలిస్తూ మధ్యవర్తులుగా వ్యవహరించడం, పంచాయితీలన్నింటికీ ఒకే ఒక వ్యక్తి పెద్దగా వుంటూ చేతికందినంత దండుకోవడం మండలంలో జరుగుతున్న బాగోతం. కాలువలపై అక్రమంగా నిర్మించిన భవనాలకు పంచాయితీ అధికారులు ఎన్ఓసిలు ఇవ్వడంతో కరెంటు అధికారులు తమ తప్పేమి లేదంటూ కరెంటు అధికారులు మీటర్లకు అనుమతులివ్వడం, భవనాలు నిర్మాణం పనులు చేపట్టకముందే మీటర్లను తగిలించేయడం, అనధికార కంగా కరెంటు కోతలను విధించడం, కొత్త మీటర్లు బిగిస్తే చేతులను తడుపుకోవడం, ఇరిగేషన్ వారు అనుమతు లివ్వడంతో, పంచాయితీ అధికారులు, పంచాయితీ అధికారులు అనుమతులివ్వడం తో మేము అదే తరహాలో వెళతామని కరెంటు అధికారులు ప్రతి ఒక్కరూ చేస్తున్న తప్పులతో మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురువడం షరా మామూలైపోయింది. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సచివాలయ, వాలంటీర్ల వ్యవస్థల విషయానికొస్తే యాభై ఇళ్లకు ఒకరిని నియమించిన వాలంటీరుకు ప్రభుత్వ పథకాల గురించి తెలియకపోవడం, ప్రజలు ఏమీ అడిగినా సంబంధం లేకుండా వ్యవహరించడం, సచివాలయ ఉద్యోగులు సమయపాలన లేకపోవడం, ప్రజలు అడిగిన సమాచారానికి వారి దగ్గర సమాధానం లేకపోవడం ఇవన్నీ సచివాలయ వ్యవస్థకే చెల్లని విసిగిపోతున్నారు. ప్రజలకు చేరువలో వుంటూ ప్రజలు ఎటువంటి ఇబ్బందులకు తావు యివ్వకుండా సచివాలయాల వ్యవస్థను ప్రభుత్వం తీసుకరాగా మండల నాయకులు, అధికారులు మాత్రం వాటికి విరుద్దంగా పంచాయితీలకు మూడు నాలుగు కిలోమీటర్ల దూరంలో నిర్మించడం, నాగిరెడ్డిపల్లె సచివాలయం - 2, నందలూరు సచివాలయం-2 సచివాలయాలు పంచాయితీలకు దూరంగా రెవెన్యూ కార్యాలయాల దగ్గర ఏర్పాటు చేయడం, అధికారులు నాయకులకు వత్తాసు పలుకుతూ ప్రభుత్వ ఆలోచనలకు విరుద్దంగా వ్యవహరించడం మండలంలో ఏమి జరుగుతుంతో తెలియక తికమకపడుతుండడం గమనార్హం, సమస్యలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్ళినా చర్యలు తీసుకోకపోవడంతో అసహనానికి గురవుతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టరు మండలంపై దృష్టి సారించి ప్రతి శాఖ అధికారులు తన బాద్యతలు నిర్వర్తించేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

భవణనిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్దరించాలి

ఏపీ బిల్డింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి యేసోబు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఈనెల 20వ తేదిన భవణనిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు ఛలో విజయవాడను జయప్రదం చేయాలని భవణనిర్మాణ కార్మికులకు ఏపీ బిల్డింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధ) ప్రొద్దుటూరు ఏరియా ప్రధాన కార్యదర్శి పూసల చిన్న ఓబన్న(యేసోబు) పిలుపునిచ్చారు. పట్టణంలోని స్థానిక మార్కెట్ యార్డ్ నందు ఏపీ బిల్డింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ అనుబంధ) అధ్యక్ష, కార్యదర్శులు మరియు ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఏపీ బిల్డింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షులు పి.శేఖరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సంధర్భంగా పూసల చిన్నఓబన్న(యేసోబు) మాట్లాడుతూ ఈనెల 6వ తేదిన చేపట్టిన చలో విజయవాడ కార్యక్రమాన్ని జూన్ 20వ తేదిక మార్చడం జరిగిందని, రాష్ట్రంలోని భవణనిర్మాణ కార్మికులందరు భవణనిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్దరించాలని, పెండింగ్‌లో ఉన్న క్లైములు వెంటనే నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయాలన్నారు. ఈ సంక్షేమ బోర్డు నందు రాష్ట్రవ్యాప్తంగా 22లక్షల మంది కార్మికులు నమోదు చేయించుకొని సంక్షేమ కార్డుల ద్వార సంక్షేమ ఫలాలు అనుభవించే వారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న క్లైయిములకు సంబంధించిన నిధులను వెంటనే మంజూరు చేసి మా సంక్షేమం కోసం మా వద్ద నుండి సభ్యత్వ రూపంలోనూ మరియు యజమాని నుండి సెస్ రూపంలోనూ వసూలు చేయబడిన కోట్లాది రూపాయలను భవణనిర్మాణ కార్మికుల కోసమే ఖర్చు పెట్టాలని, రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ బోర్డు నుండి పవర్ ఫైనాన్స్ పేరుతో కార్పొరేషన్లకు దారి మళ్లించిన నిధులను వెంటనే బోర్డు నందు జమచేయాలని అన్నారు. నూతనంగా సంక్షేమ కార్డులు మంజూరు చేసి, సంక్షేమ బోర్డును కాపాడి కార్మికులను ఆదుకోవాలని లేనిపక్షంలో ఈనెల 20వ తేదిన ఛలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేసి కార్మికులకు న్యాయం జరిగేంత వరకు పోరాడుతామన్నారు. ఈ సమావేశంలో ఏపీ బిల్డింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం ప్రొద్దుటూరు ఏరియా సమితి అధ్యక్షుడు ఎం.సుధాకర్, ఓబులేసు, కుమార్ రాజు, రమణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి రూ.20,116 విరాళం

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : మండల పరిధిలోని అనంతపురం గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ అనంతపురం గంగమ్మ తల్లి దేవతా దేవస్థానం అభివృద్ధి కొరకు ప్రొద్దుటూరుకు చెందిన దాత పసుపుల శశికుమార్ రూ.20,116లు విరాళంగా ఆలయ కార్యనిర్వాహణ అధికారి సి.రవీంద్ర రాజుకు నగదు రూపంలో అందచేశారు. ఈవో రవీంద్ర రాజు దాత శశి కుమార్‌కు రసీదును అందచేసి, అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఈవో రవీంద్ర రాజు మాట్లాడుతూ ఇలాగే ఎల్లపుడు దాతలు మరింత సహకరించి ఆలయ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మెంబర్ సుబ్బరాయుడు, తదితరులు పాల్గొన్నారు.

కాలువకు కోట్లాది రూపాయలు ఖర్చు చేసిన ప్రయోజనం శూన్యం

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల కేంద్రంలోని ఆలయం సమీపంలో ఉన్న ఉత్తర వైపు ఉన్న డ్రైనేజీ కాలువను ఇటీవల కోట్లాది రూపాయలు ఖర్చు చేసి పనులు పూర్తి చేయడంతో టీ స్టాల్లు, హెూటల్ యాజమాన్యాలు, కూల్‌డ్రింక్ షాపు వారి డిస్పో గ్రాసులను అదే కాలువలో వేయడంతో కాలువ దుర్వాసన వెదజల్లుతుందని పంచాయతీరాజ్ శాఖ స్వచ్ఛభారత్ కింద డస్ట్ బిన్నులు ఇచ్చి పంచాయతీ కార్మికుల ద్వారా చెత్తను సేకరించి ఊరు బయలికి తరలించేవిధంగా కార్మికులను ప్రభుత్వం ఏర్పాటు చేసినా ప్రజలు మాత్రం యధావిధిగా టీ గ్లాసులు, కూల్‌డ్రింక్ షాపుల యాజమానులు చెత్తచెదారాలను కాలువలో వేయడం మల్లా గతంలో ఉన్న కాలువ మాదిరి యదావిధంగా తయారు చేస్తున్నారని పంచాయతీ రాజ్ శాఖ వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు ప్రజలు ఆరోపిస్తున్నారు. అదేవిధంగా కాలువకు పైన ఇనుప మాదిరి కంచె కానీ, పై బాగానా ఏది ఒకటి ఏర్పాటు చేయాలని గ్రామస్థులు, ప్రజలు కోరుకుంటున్నారు. ఆ డ్రైనేజీ కాలువకు రక్షణ లేకపోవడంతో చిన్న చిన్న ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని భక్తులు, బ్రహ్మంగారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వారికి ఏదైన ప్రమాదం జరిగే అవకాశం ఉందని ఆరోపిస్తున్నారు. వాహణాలు కూడ కాలువలో పడే అవకాశం ఉన్నాయని వారికి రక్షణ ఏర్పాటుచేయాలని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైన సంబంధించిన అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ డ్రైనేజీ కాలువపై దృష్టి పెట్టాలని తెలియజేస్తున్నారు.

ఘనంగా నాగారపమ్మకు పూజలు

విశాలాంధ్ర-సుండుపల్లి : భక్తుల కొంగుబంగారం నాగారపమ్మ జాతర సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకములు నిర్వహించారు. ఉదయం అమ్మవారికి సాంప్రదాయబద్ధంగా జల్ది సంఘం నిర్వహించి ఆలయ పూజారులు రజకులు ఆలయ తూర్పు భాగాన ఉన్న నాగుల పుట్ట దగ్గరికి మేళ తాళాలతో వెళ్లి పుట్టను పూజించి పుట్టమన్నును తీసుకొచ్చి అమ్మవారికి సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో నాగలరాల వద్ద భక్తులు తమ కోర్కెల్లో భాగంగా ఉపవాసాలతో మొక్కులు తీసుకున్నారు. అనంతరం భక్తులకు అమ్మవారి దర్శనాన్ని కల్పించారు. ఈ సందర్భంగా చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

లోకేష్-భూపేష్ దెబ్బకి ప్రభుత్వంలో చలనం

విశాలాంధ్ర-కొండాపురం: లోకేష్-భూపేష్ జోడి దెబ్బకి ప్రభుత్వంలో చలనం వచ్చిందని అందులో భాగంగానే గండికోట ప్రాజెక్టు నిర్మాణం వల్ల ముంపునకు గురైన మొదటి విడత 14గ్రామాలకు సంబంధించిన పునరావాసా ప్యాకేజీకి స్థానికత నిర్ధారించే పత్రాలు తీసుకోవడం తెలుగుదేశం విజయం అని తెలుగుదేశం పార్టీ జమ్మలమడుగు ఇంచార్జ్ దేవగుడి భూపేష్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక టీడీపీ కార్యాయలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యువగళం పాదయాత్రలో భాగంగా జమ్మలమడుగు నియోజికవర్గం నందు గండికోట నిర్వాసితులతో ఏర్పాటుచేసిన ముఖాముఖి కార్యక్రమం లో పలువురు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 4సంవత్సరాలు దాటినా మొదటి విడత 14గ్రామాలకు ఇవ్వాల్సిన రూ.3.25లక్షలు ఇంతవరకు ఇవ్వలేదని, ఆర్అండ్ఆర్ కాలనీలలో అభివృద్ధి పనులు ఎక్కడికక్కడ ఆగిపోవడం నిర్వాసితులు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. ఈ నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ మే 30వ తేదిన జమ్మలమడుగు బహిరంగ సభలో తెలుగుదేశం అధికారంలోకి వచ్చిన వెంటనే నిర్వాసితులకు రావాల్సిన ప్యాకేజీ అందచేస్తామని, ఆర్అండ్ఆర్ కాలనీలలో అభివృద్ధి పనులు చేస్తామని, నిర్వాసితుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని అందువల్ల ప్రభుత్వంలో చలనం వచ్చి పత్రాలు సేకరిస్తుందని అది కేవలం కాగితాలకే పరిమితం కాకుండా వెంటనే పరిహారం ఇవ్వాలని డిమాండ్‌చేశారు. అంతేకాకుండా గండికోట ప్రాజెక్టు ఫేస్-2ముంపు గ్రామాలైన 8గ్రామాలలో రూ.10లక్షల ప్యాకేజీ ఇస్తామని, వయస్సు కట్‌ఆఫ్ తేదీని తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చిన 30.10.2017కాకుండా చెక్కులు ఇవ్వడానికి 2, 3 నెలలు ముందుగా నిర్ణయించి ఇస్తామని, పునరావాసా కాలనీలలో 2021 సంవత్సరం కల్లా 100శాతం పనులు పూర్తి చేస్తామని హామీలు ఇచ్చి రావాలి జగన్ కావాలి సుధీర్ అని ఇంటింటిక కరపత్రాలు పంపిణి చేసి అధికారంలోకి వచ్చాక రూ.10లక్షల ప్యాకేజీ అందచేసినప్పటికి వయసు కటాఫ్ పెంచకపోవడం వల్ల వేలాది మంది యువతి, యువకులు ప్యాకేజీకి అర్హత లేక ఇబ్బందులు పడుతున్నారని, వైకాపా అధికారంలోకి వచ్చినాక 2020లో పరిహారం పంపిణి చేశారని ఈ మూడు సంవత్సరాల తేడా వల్ల వేలాది మంది అర్హత కోల్పోయారని దానితో ఇబ్బంది పడుతున్నారని మండిపడ్డారు. అదేవిధంగా చిత్రావతి నదిలో పడిపోయిన విద్యుత్ స్థంబాల విశయం కూడ లోకేష్-భూపేష్ దృష్టికి రావడంతో ఆగమేఘాల మీద పనులు పూర్తి చేయడం జరిగిందని అన్నారు. సంకేపల్లి వద్ద పెన్నానదిలో బ్రిడ్జి నిర్మాణం పూర్తి కావాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నాగేశ్వరరెడ్డి, రామసుబ్బారెడ్డి, శంకర్ రెడ్డి, రమణారెడ్డి, గిరీష్‌నాథ్, కృష్ణారెడ్డి, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
వైఎస్ఆర్ కడప జిల్లా



వికలాంగులను అన్ని విధాలా ఆదుకుంటాం :నారా లోకేష్

విశాలాంధ్ర - మైదుకూరు : యువగళం పాదయాత్ర 117 రోజు మైదుకూరు లో సాగుతుంది ఆదివారం తెలుగుయువత జిల్లా అధికార ప్రతినిధి నేట్లపల్లి శివరామ్ మరియు తెదేపా వికలాంగుల విభాగం జిల్లా అధ్యక్షుడు మురళి మరియు వివిధ రకాల విభిన్న ప్రతిభావంతులతో కలిసి భూమాయపల్లి విడిది కేంద్రం వద్ద తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను కలిసి వినతిపత్రం అందించారు. తెదేపా ప్రభుత్వంలో మన నాయకుడు చంద్ర బాబు నాయుడు మానవతా వాదంతో మూడువేల రూపాయలు పింఛను పెంచారు, రాయితీ రుణాలు ఇచ్చారు,ఇళ్ల స్థలాలు ఇవ్వడం జరిగింది. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినాక అనేక నిబంధనలు పెట్టి పింఛన్లు తొలగించిందన్నారు. తెదేపా ప్రభుత్వం వచ్చాక వికలాంగులా జీవితాల్లో వెలుగులు నింపాలని కోరారు.నారా లోకేష్ స్పందించి తప్పకుండా గత మన తెదేపా ప్రభుత్వంలో చేసిన సంక్షేమం కన్నా మెరుగైన సౌకర్యాలు, సంక్షేమం,రాజకీయ అవకాశాలు కల్పిస్తామని హామీఇచ్చారు.

దుస్తుల పంపిణీ

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లెలోని మదర్ థెరిస్సా వృద్ధాశ్రమంలో నిర్వాహకుడు వెంకట సుబ్బయ్య ఆధ్వర్యంలో ఆదివారం దుస్తులను పంపిణీ చేయడంతో పాటు పర్యావరణ పరిరక్షణ కోసంబ మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ నర్రెడి తులసి రెడ్డి, పులివెందుల డిఎస్పీ వినోద్ కుమార్, వేంపల్లి సిఐ వేంకటేశ్వరులు, ఎస్ఐ తిరుపాల్ నాయక్, చైతన్య స్కూల్ కరస్పాండెంట్ చక్రపాణి రెడ్డి ముఖ్య అతిథితులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ మానవ సేవయే మాధవ సేవ అని, అందులో అనాథలకు, వృద్ధులకు చేసే సేవ మరింత విశిష్టమైనదనన్నారు. మానవ మనుగడకు చెట్లు అవసరమని, చెట్లు లేకపోతే మానవ మనుగడే లేదన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి, రామక్రిష్ణ, ఉత్తన్న, బాలం సుబ్బరాయుడు, బద్రి, రాఘవయ్య, రవి, నామా వినయ్, నాగార్జున, శ్రావణ్ కుమార్, రమణమ్మ, శ్రీకళ తదితరులు పాల్గొన్నారు.

చిత్రలేఖనంపై పోటీలు

విశాలాంధ్ర-కడప: పులివెందుల స్థానిక గ్రంథాలయంలో ఆదివారం విద్యార్థులకు చిత్రలేఖనంపై పోటీలు నిర్వహించారు. గ్రంథాలయ వేసవి శిబిరాలను పురస్కరించుకుని లైబ్రేరియన్ కృష్ణకిశోర్‌రెడ్డి ఆధ్వర్యంలో చిత్రలేఖనంతో పాటు విద్యార్థులు కథలు చదవడం పద్యాలు చెప్పడం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థులు వారు నేర్చుకున్న కథలను చదివి వినిపించారు. అనంతరం విద్యార్థులకు లైబ్రేరియన్ సమోసాలు పంపిణీ చేశారు.

ఘనంగా పోలేరమ్మ జాతర

విశాలాంధ్ర-అట్లూరు : అట్లూరు మండలంలోని రెడ్డిపల్లె గ్రామం బద్వేల్-కడప ప్రధాన రహదారి మెయిన్‌రోడ్డులో నూతనంగా నిర్మించిన పోతురాజు సహిత పోలేరమ్మ జాతర మహోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. చుట్టు పక్కల గ్రామాల భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని పోలేరమ్మకు ప్రత్యేకపూజలు చేశారు. అనంతరం పోలేరమ్మకు భక్తులు బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ కమిటీ ధర్మకర్త వెంకటేష్‌యాదవ్ సహకారంతో భక్తులకు సౌకర్యాలు కల్పించారు. ఈ దేవాలయానికి చుట్టుపక్కల నూతనంగా సుమారు రూ.15లక్షల నిధులతో కువైట్‌లో ఉండే కృష్ణయాదవ్, కె.పెంచల్‌రెడ్డిల సహకారంతో చందాల రూపంలో రాబట్టి రేకులు ఏర్పాటు చేయడంతో నూతన శోభ సంతరించుకుంది. అట్లూరు కెసి రాజు ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

బీజేపీ ఎంపీని బర్తరఫ్ చేయాలి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : దేశంలో మహిళలకు రక్షణ కల్పించలేని బీజేపీ సర్కార్ వెంటనే దిగి పోవాలని యూత్ కాంగ్రెస్ జిల్లా ఉప అధ్యక్షులు వెన్నపూస మధు రెడ్డి మాట్లాడారు. భారతదేశం కోసం నిరంతరం మహిళా రేజర్లు కష్టపడి భారత దేశం కోసం ఎన్నో పతకాలు సాధించిన మహిళా రెజర్లు పైన బీజేపీ ఎంపీ అయిన బ్రిజ్ భూషణ్ లైంగికంగా వేధిస్తున్నాడు అని మహిళా రేజర్స్ ఆందోళన చేస్తుంటే ఈ మోడీ ప్రభుత్వం, కనీసం సిగ్గు లేకుండా చూసి చూడనట్టు ఉండటం దారుణం అని అన్నారు. అంతేకాకుండా ఈ భారత దేశంలో ఆడవాళ్ళని మహిళలను సీతాదేవిగా బావించే ఈ భారత దేశంలో కామంతో సీతా దేవిని, ఎత్తు కెల్లాడని రావణుని, శ్రీరాముడు చంపితే అది ధర్మము అని భావించి శ్రీరాముడు వెనుక నిలిచిన ఈ దేశం భారత దేశం అని గుర్తుకు తెచ్చు కావాలని అన్నారు. మరి ఇప్పుడు ఉన్న భారత దేశం లో కామంతో తన కోరికలు తీర్చమని, అసభ్యకరంగా, శారీరకంగా , మానసికంగా వేధిస్తున్నాడని బ్రిజ్ భూషణ్ చరణ్ సింగ్ మీద పోరాడుతుంటే మాత్రం ఈ దేశం గానీ రాష్ట్ర ఎంపీలు గానీ, మహిళా రేంజర్స్ పైన వారి న్యాయం కోసం నిలబడక పోవడం దారుణం అని అన్నారు. అతి త్వరలో కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో కేంద్రంలో అధికారంలోకి వస్తుంది అని అప్పుడు ఎవరైనా ఇలాంటి పనులు చేస్తే ఉరి శిక్ష వేసే విధంగా చర్యలు తీసుకుంటామని, వెన్న పూస మధు రెడ్డి మాట్లాడారు. ఇప్పటికైనా బీజేపీ సర్కార్ కళ్ళు తెరచి మహిళా రేంజర్స్‌కి న్యాయం చేయాలని కాంగ్రెస్ పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నామన్నారు.

ఆగేది కాదు యువ గళం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : వైకాపా నేతలు చిల్లర రాజకీయాలతో ఆపాలన్న తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నిర్వహిస్తున్న యువగళం పాదయాత్ర ఆగదని తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి హెచ్చరించారు. నారా లోకేష్ పాదయాత్ర కడపలో కొనసాగేందుకు అనుమతుల కోసం ఎస్పీ బంగాళాలో ఆదివారం ఎస్పీని టిడిపి నేతలు కలిశారు. ఈ సందర్భంగా హెటల్ హరిత ప్రాంగణంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశం లో మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ జనవరి 27న చిత్తూరులో ప్రారంభమైన నారా లోకేష్ పాదయాత్ర, అనంత, కర్నూల్‌లలో దిగ్విజయంగా కొనసాగిందన్నారు. సీఎం జగన్ సొంత జిల్లాలో లోకేష్ పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పట్టారన్నారు. ప్రొద్దుటూరులో రెచ్చగొట్టే విధంగా ఫ్లెక్సీలు వేయించి, లోకేష్ పై కోడుగుడ్డు విసిరారన్నారు. పాదయాత్రకు ఏదో ఒక రకంగా అంతరాయం కలిగించాలన్నదే వారి లక్ష్యమని, వైకాపా నేతల తీరుపై పరోక్షంగా మండిపడ్డారు. పాదయాత్ర కొనసాగే ప్రాంతానికి ముందుగా పోలీసు అధికారులు అనుమతులు ఇస్తే ఆ ప్రాంతాన్ని పరిశీలించే అవకాశం ఉంటుందన్నారు. అనుమతులు చట్టపరంగా ఇవ్వాలన్నారు. టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ యువ గళం పాదయాత్ర నిర్వహిస్తున్న తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కు పోలీసులు గట్టి భద్రత కల్పించాలన్నారు. పాదయాత్రలో యువనేత నారా లోకేష్‌కు ప్రజలు మంగళ హారతులు పడుతూ ఆయన వెంట నడుస్తున్నారన్నారు. జిల్లాలో లోకేష్ పాదయాత్ర దిగ్విజయంగా కొనసాగుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు మల్లెల లింగారెడ్డి, ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్త నరసింహారెడ్డి, కడప నియోజకవర్గం అమీర్ బాబు, ప్రొద్దుటూరు ప్రవీణ్ కుమార్ రెడ్డి, రమేష్ కుమార్ రెడ్డి, రాష్ట్ర నాయకులు గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చికెన్ ధరలను అదుపుచేయండి: కాంగ్రెస్

విశాలాంధ్ర-కడప: పులివెందుల పట్టణంలో మటన్ ధరలు తగ్గించినట్లుగానే చికెన్ ధరలను కూడా అదుపు చేయాలని కాంగ్రెస్‌పార్టీ పులివెందుల అసెంబ్లీ ఇన్‌చార్జి వేలూరు శ్రీనివాసరెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందుల పట్టణంలో ఆదివారం మటన్ ధరలు కాస్త తగ్గించడం కాంగ్రెస్ పార్టీ స్వాగతిస్తుందదన్నారు. అయితే ఒక్కసారగా పెరిగిన చికెన్ ధరల మాటేమిటని ఆయన ప్రశ్నించారు. మటన్ ధర కిలో రూ.800ల నుంచి 100 రూపాయలు తగ్గిస్తూ రూ.700ల చొప్పున విక్రయించేలా మున్సిపల్ పాలకవర్గం చొరవ చూపటం అభినందనీయమన్నారు. మరి ఇదే సమయంలో పులివెందుల పట్టణం లో చికెన్ ధరలు మరింత ప్రియంగా మారాయన్నారు. ఇదివరకు చికెన్ కిలో రూ.180 నుంచి రూ.200ల వరకు విక్రయించే వ్యాపారులు ఇప్పుడు చికెన్ కిలోరూ.240 నుంచి రూ.260 వరకు ధరలు పెంచారన్నారు. ఒకవైపు మటన్ ధరలు తగ్గిస్తే మరోవైపు చికెన్ ధరలు పెరుగుతాయా అంటూ మరో వారు శ్రీనివాస్ రెడ్డి ప్రశ్నించారు. మాంసపు ప్రియులకు ఒక కంట కన్నీరు మరో కంట పన్నీరు అంటే ఇదేనేమో అన్నారు. చికెన్ ధరల విక్రయాలలో ఏదో మతల జరుగుతోందని ఆయన సందేహం వ్యక్తం చేశారు. మున్సిపల్ పాలకవర్గం మరో మారు ఆలోచించి మటన్ ధరలు కాస్త తగ్గించినట్లుగానే చికెన్ ధరలు కూడా కాస్త తగ్గించాలని ఆయన కోరారు. అదే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మటన్, చికెన్ ధరలతో పాటు అన్ని రకాల నిత్యావసరాల ధరలు సామాన్యులకు అందుబాటులో ఉండేలా కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు.

విజయవంతమైన పుష్పగిరి గిరి ప్రదక్షిణ

విశాలాంధ్ర - వల్లూరు : పౌర్ణమి సందర్భంగా పుష్పగిరి మహాక్షేత్రం లో తలపెట్టిన గిరి ప్రదక్షిణ కార్యక్రమం విజయవంతమైనట్లు పుష్పగిరి ధర్మ పరిరక్షణ సేన నిర్వాహకులు, ఇంటెక్ లైఫ్ టైం మెంబర్ సట్టి భారవి పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం ఎర్రముక్క పల్లిలోని తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. భక్తులు అత్యధిక సంఖ్యలో భక్తిశ్రద్ధలతో పాల్గొని గిరి ప్రదక్షిణ కార్యక్రమంలో పాల్గొన్నారన్నారు. జిల్లా నలుమూలల నుంచి భక్తులు విశేషంగా పాల్గొని తమ యొక్క మొక్కుబడులను స్వామివారికి సమర్పించుకున్నా రని తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రజల నుంచి మరింత విశేష స్పందన ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అంతకుముందు ఉదయాన్నే పుష్పగిరి పీఠాధిపతుల వారు టెంకాయ కొట్టి గిరి ప్రదక్షణ కార్యక్రమం ప్రారంభించిన ప్రదేశం నుంచే నేడు కూడా పూలమాలవేసి టెంకాయ కొట్టి గిరి ప్రదక్షిణ కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అల్పాహారము, నీళ్లు, మజ్జిగ అడుగడుగున ఏర్పాటు చేశామన్నారు.ఈ కార్యక్రమానికి సహకరించిన స్థానికులు సునీల్, విశ్వనాథరెడ్డి, కాల్వ భాస్కర్ రెడ్డి, మురళీకృష్ణారెడ్డి, తాడిగొట్ల వెంకట సుబ్బారెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పుష్పగిరి క్షేత్ర ధర్మ పరిరక్షణ సేన సభ్యులు, జగన్మాత మారెమ్మ దేవాలయం సభ్యులు భాస్కర, సత్యనారాయణ, బాలకృష్ణ, వరప్రసాద్, నాగేంద్ర స్వామి,శ్రీనివాసులు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

24 గంటల్లో హత్య కేసును చేధించిన పోలీసులు

ఏడుగురు అరెస్టు, వీరిలో ఇరువురు ఇంజినీరింగ్ విద్యార్థులు : డి.ఎస్పీ

విశాలాంధ్ర-కడప క్రైం : చింతకొమ్మదిన్నె మండలం బుగ్గలేటిపల్లె సమీపంలో మూలకవంకలోని కంప చెట్లలో హత్య చేసి, ఆనవాలు లేకుండా చేయడానికి శవాన్ని కాల్చిన హత్య కేసును 24 గంటల్లో చేధించినట్లు కడప డి.ఎస్పీ ఎం.డి షరీఫ్ తెలిపారు. ఈ సంఘటనకు సంబంధించి ఏడుగురిని అరెస్టు చేయగా, వీరిలో ఇరువురు మహిళలు, ఇరువురు ఇంజినీరింగ్ విద్యార్థులు వున్నారు. ఆదివారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డి.ఎస్పీ మాట్లాడుతూ ఈ నెల 2వ తేదీ సాయంత్రం చింతకొమ్మదిన్నె మండలం, బుగ్గలేటిపల్లె సమీపంలో మూలవంకలోని కంపచెట్లలో పాలెంపల్లి శ్రీకాంత్ రెడ్డి (31)ని హత్య చేసి, ఆనవాలు లేకుండా చేయడానికి శవాన్ని కాల్చి వేశారన్నారు. ఈ సంఘటనను చేధించేందుకు కడప రూరల్ సి.ఐ కె అశోక్ రెడ్డి, చింతకొమ్మదిన్నె ఎస్.ఐ బి.అరుణ్ రెడ్డి, మరి కొంత మంది సిబ్బందితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ముద్దాయిల కోసం ప్రత్యేక నిఘా వుంచామన్నారు. ఈ క్రమంలో దర్యాప్తులో భాగంగా తమకు అందిన సమాచారం మేరకు ఈనెల 3వ తేదీ మధ్యాహ్నం చింతకొమ్మదిన్నె మండలం ఊటుకూరు సర్కిల్ - రిమ్స్ ఔటర్ రింగ్ రోడ్డులోని పెద్దముసల్ రెడ్డిపల్లె క్రాస్ రోడ్డు వద్ద అరెస్టు చేశామన్నారు. వీరి వద్ద నుండి హత్యకు ఉపయోగించిన రెండు మోటారు సైకిళ్లు, 7 సెల్ ఫోన్లు, 2 కట్టెలు, క్రికెటె బ్యాట్, శవాన్ని కాల్చడానికి పెట్రోల్ తెచ్చిన రెండు ప్లాస్టిక్ క్యాన్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ కేసులో అరెస్టు అయిన వారు కడప నగరానికి చెందిన ఏ 1 అద్దూరు చైతన్య కుమార్ రెడ్డి (30) ఏ 2 అవ్వారు లీల అలియాస్ శ్రీలీల (32) ఏ 3 ముద్దాల చాముండేశ్వరి (38), ఏ 4 సోమ శివ ప్రశాంత్ యాదవ్ (కె.ఎస్. ఆర్.ఎం కళాశాలలో సివిల్ ఇంజినీరింగ్ సెకండ్ ఇయర్ చదువు తున్నాడు), ఏ 5 జకట ఉదయ్ కిరణ్ (24), ఏ6 సింగనమల వెంకట సాయి (21) (కె.ఎస్. ఆర్.ఎం. ఇంజినీరింగ్ కళాశాలలో బిటెక్ చదువుతున్నారు), ఏ 7 కాకి మోహన్ చంద్ర (53) వున్నారన్నారు. మృతుడు పాలెంపల్లి శ్రీకాంత్ రెడ్డి స్నేహితు డు అయి న సత్యనారాయణ అలియాస్ సత్యం ఏ 1, ఏ 2 వద్ద చెరో రూ.10 లక్షలు అప్పు చేసి, కనిపించకుండా తిరుగుతుండగా, ఏ1, ఏ 2 లు సత్యనారాయణను వెతికి పట్టుకొని పెద్ద మనుషుల వద్ద రెండు, మూడు సార్లు పంచాయితీ పెట్టారని , అతని తరపున మృతుడు పూచి ఇచ్చి పంపించారన్నారు. ఆ తర్వాత మృతుడు సరిగా స్పందించకుండా తిరుగుతుండడంతో మే 31వ తేదీన ఏ 1, ఏ 2లు ఒక పథకం ప్రకారం ఏ 3 సహకారంతో మృతున్ని నాగరాజుపేట లోని ఏ 3 ఇంటికి పిలిపించి అక్కడ ఏ4 నుండి ఏ 6 సహకారంతో డబ్బు చెల్లిస్తే వదిలి పెడుతామని, మృతుడిని అక్రమంగా నిర్బంధించి, కొట్టి తర్వాత అక్కడ నుండి ముత్తరాసువీధిలో ఏ2 ఇంటికి రాత్రి వేళ్ల తీసుకెళ్లారన్నారు. తమ అప్పు ఎలాగైనా తీర్చాలని మృతుడిని పదే పదే కట్టెలతో , క్రికెట్ బ్యాట్ తో విచక్షణా రహితంగా కొట్టి, ఈ నెల 1వ తేదీ సాయంత్రం 5 గంటల ప్రాంతంలో తిరిగి డబ్బు విషయమై ఏ 1, ఏ 4 నుండి ఏ 6 లు మృతున్ని తిరిగి కట్టెలతో, క్రికెట్ బ్యాట్ తో విచక్షణా హరితంగా కొట్టి, కాళ్లు, చేతులు, యద భాగంలో కొట్టడంతో మృతుడు స్పృహ కోల్పోయి అక్కడికక్కడే మృతి చెందారని డి.ఎస్పీ వివరించారు. ఆ తర్వాత మృతుడి శవాన్ని కాల్చి మాయం చేయాలని అందరూ నిర్ణయించుకొని ఒక ఇతియోస్ కారును బాడుగకు తీసుకుని రూ.1200లకు రెండు క్యాన్లలో పెట్రోలు పట్టుకుని చింతకొమ్మదిన్నె మండలం బుగ్గలేటిపల్లి సమీపంలోని మూలవంక వద్ద వున్న కంపచెట్లలో వేసి పెట్రోల్ పోసి అంటించారన్నారు. కేసును చేధించడంలో ప్రతిభ కనబరచిన సిఐ కె అశోక్ రెడ్డి, ఎస్.ఐ బి అరుణ్ రెడ్డి,ఎస్.బి. ఎస్.ఐ ఎన్ రాజ రాజేశ్వర్ రెడ్డి, పోలీసులను ఎస్పీ కెకెఎన్ అన్బురాజన్ అభినందించారని డి.ఎస్పీ తెలిపారు.

బాలాసోర్ ఘటనకు రైల్వే అధికారులే బాధ్యులు: అప్

విశాలాంధ్ర-వేంపల్లె: ఓడిశా రాష్ట్రంలోని బాలసోర్‌లో చోటు చేసుకున్న ప్రమాద ఘటనకు రైల్వేశాఖ అధికారులే బాధ్యత వహించాలని ఆమ్‌ఆద్మీపార్టీ జిల్లా కో ఆర్డినేటరు రహంతుల్లా పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ సిగ్నల్స్ సరిగ్గా పనిచేయని కారణంగానే మూడు రైళ్లు ఒకేసారి ఢీకొన్నాయన్నారు.మానవత తప్పిదం వల్లనే ఈ పెనుప్రమాదం సంబవించినట్లు ప్రాథమిక నివేదికలో నిర్ధారించారన్నా రు. మృతుల కుటుంబాలకు సుమారు కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, అలాగే గాయపడిన వారికి కూడా పూర్తిస్థాయిలో పరిహారం అందించి వారి కుటుంబంలో ఒక్కరికీ రైల్వేశాకలో ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ రైల్వే ప్రమాదంలో వందలాది మంది చనిపోవడానికి, గాయపడటానికి కారణమైన రైల్వే సిబ్బంది, అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ఘనంగా గౌతం పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కడప నగరం రవీంద్రనగర్‌లోని యుఎస్ మహల్ ఫంక్షన్ హాలులో నందలూరులో పనిచేస్తున్న డిప్యూటీ తాహసీల్దార్ జ్యోతి మనువడు గౌతమ్ మొదటి సంవత్సరం పుట్టినవేడుకలు అంగరంగవైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బంధు మిత్రులు, రెవెన్యూ ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని గౌతమ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ తాహసీల్దార్ జ్యోతి మాట్లాడుతూ తమ మనువడు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆశీర్వదించారు. అనంతరం అక్కడ సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. పుట్టినరోజు వేడుకలకు హాజరైన ప్రతి ఒక్కరికీ విందు భోజనం పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు.

మామిడి రాకతో అరటికి తగ్గిన గిరాకీ



విశాలాంధ్ర-తొండూరు: ఈ ఏడాది మామిడి రాకతో అరటికాయలకు గిరాకీ బాగా తగ్గింది. ఈ క్రమంలో వ్యాపారులు కూడా కొనుగోలుకు ముందుకు రాలేదని సాగు రైతులు ఆందోళనకు గురవుతున్నారు. వేసవి కావడంతో మామిడితో పాటు కళింగర, కర్బూజా, బొప్పాయి, అల్లనేరేడు, జామ పండ్లు మార్కెట్లోకి వచ్చాయి. ఇదిలా ఉండగా ఈ దఫా మహారాష్ట్రలో అరటి దిగుబడి ఎక్కువగా వచ్చిందని, దీనితో జిల్లాలో అరటికీ డిమాండ్ కూడా తగ్గిందని రైతులు చెబుతున్నారు. ఏటా వేసవిలో అరటి రైతులకు ఇదే పరిస్థితి ఎదురవుతుంది. ముఖ్యంగా ఈ ప్రాంతంలో శీతల గోదాములు లేని కారణంగా అరటి రైతు మరిన్ని కష్టాలు ఎదుర్కోవాల్సి వస్తుంది. ప్రస్తుతం అరటికీ ధర టన్ను 10 వేలకు మించి లేదని రైతులు సూచనప్రాయంగా చెబుతున్నారు. కృష్ణా జలాలు కూడా అందుబాటులో ఉన్న కారణంగా అరటి సాగు విస్తీర్ణం మరింత పెరిగిందని చెప్పవచ్చు. పులివెందుల నియోజకవర్గ వ్యాప్తంగా అరటి10886 హెక్టార్లు, అలాగే మామిడి1390.9 హెక్టార్లలో సాగుతున్నట్టు ఉద్యాన శాఖ అధికారుల ద్వారా తెలుస్తోంది. వీటి సాగు వివరాలు ఇలా ఉన్నాయి.పులివెందల నియోజకవర్గ పరిధిలో చక్రాయపేట మినహా మిగిలిన అన్ని మండలాలలో అరటి సాగుతోంది. పులివెందులలో 1966.1 హెక్టార్లు, అలాగే లింగాల మండలంలో 4841 హెక్టార్లు. సింహాద్రిపురం మండలంలో 47.4 హెక్టార్లు, తొండూరు మండలంలో 132.7 హెక్టార్లు, వేంపల్లి మండలంలో 17 51.2 హెక్టార్లు వేముల మండలంలో 217.8 హెక్టార్లలో అరటి సాగవుతుంది. అదే విధంగా ఉద్యాన శాఖ అధికారుల సమాచారం మేరకు మామిడి సాగు వివరాలు ఉన్నాయి, చక్రాయపేట మండలంలో 11 90.8 హెక్టార్లు పులివెందుల మండలంలో 32.6 హెక్టార్లు, సింహాద్రిపురం మండలంలో 7.1 హెక్టార్లు . తొండూరు మండలంలో 17.6 హెక్టార్లు. వేంపల్లి మండలంలో 50.5 హెక్టార్లు. వేముల మండలంలో 48.2 హెక్టార్ల చొప్పున మామిడి సాగవుతుంది. లక్షలాది రూపాయలు పంట సాగుకు వెచ్చించి దిగుబడి చేతికందే సమయంలో ధర లేకపోవడం పట్ల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మొత్తం మీద నష్టాల బాటలో పయనిస్తున్న అరటి రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ఆదిశగా ప్రజాప్రతినిధులు అధికారులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు చొరవ చూపాలని రైతులు కోరుతున్నారు

ఎస్పీ బాలుకు ఘన నివాళి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఎస్పీ బాలు ఎంతో గొప్ప గాయకులు, ఆయన ఎన్నో సినిమాలకు పాటలు పాడారు. టీడీపీ కోసం కదలిరండి తెలుగు దేశం కార్యకర్తలారా అని ఆయన పాడిన పాట కార్యకర్తల్లో ఉత్సాహం నింపి ఉరకలు వేసే విధంగా అద్భుతంగా ఉంటుంది. స్వర్గీయ ఎన్టీ రామారావు నటించిన వేటగాడు, అడవి రాముడు, కొండవీటి సింహం, డ్రైవర్ రాముడు ఇలా ఎన్నో చిత్రాలకు ఎస్పీ బాలసుబ్రమణ్యం ఎన్నో పాటలు పాడిన గాయకులు ఎస్పీ బాలసుబ్రమణ్యం అని తెలుగు ప్రజలు ఎప్పటికీ ఆయనను మరువలేమని అన్నారు. గాయకులు ఎస్పీ బాలసుబ్రమణ్యం జయంతి సందర్భంగా 28వ డివిజన్ నందు నందమూరి వంశ అభిమానులు అల్లా ప్రకాష్ వారి కార్యాలయం నందు స్వర్గీయ బాలసుబ్రమణ్యం జయంతికి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కడప సిటీ ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సినీ నటుడుగా సంగీత దర్శకుడిగా సినీ రంగానికి ఆయన ఎంతో సేవలందించారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్కే సేవా సమితి అధ్యక్షులు అబ్దుల్ కరిముల్లా, 28 డివిజన్ ఇంచార్జి గాజులపల్లి రాఘవ, నందమూరి అభిమానులు సీనియర్ టిడిపి అభిమాని బాలయ్య, షబ్బీర్, అమర్, నూర్ పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి సైంటిఫిక్ టెంపర్‌ను కలిగి ఉండాలి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : జిల్లా కేంద్ర గ్రంథాలయం కడప నందు నిర్వహిస్తున్న వేసవి శిక్ష ణా శిబిరంలో 28వ రోజున విద్యార్థులకు మ్యాజిక్‌పై అవగాహనా తరగతులు ఏర్పాటు చేయ డం జరిగింది. మ్యాజిక్ దాని వెనుకల ఎలాంటి అతీంద్రశక్తులు లేవు అని కేవలం దాని వెనుకాల సైన్సు మాత్రమే ఉంటుందని జనవిజ్ఞాన వేదిక కడప జిల్లా సభ్యులు జి.సమీర్‌భాష విద్యార్థులకు తన ప్రయోగాల ద్వారా తెలియజేసా రు. ఈ మ్యాజిక్ తెలుసుకో వడం ద్వారా మూఢ నమ్మకాలను దూరము చేయుచ్చని అని అన్నారు. మైండ్ రీడింగ్ అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగినది. విద్యార్థులకు తార్కిక జ్ఞానం పెరగడానికి ఉపయోగపడుతుందని సమీర్‌భాష విద్యార్థులకు ప్రాటికల్ రూపం తెలిపారు. బాబాల పేరుతొ జనాలను ఏవిధంగా మోసాల చేస్తారో ఈ ఇంద్రజాలం ద్వారా విద్యార్థులకు చూపడం జరిగినది. ప్రతి విద్యార్థి కుడా సైంటిఫిక్‌గా జ్ఞానంను కలిగి వుండాలని తెలిపారు. ఆదివారం స్పోకెన్ ఇంగ్లిష్, క్రాఫ్ట్, కథలు, డ్యాన్స్ తరగతులను వేసవి శిక్షణా శిభిరంలో నిర్వహించబడినవి. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లైబ్రేరియన్ పవన్ కుమార్, పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు

విశాలాంధ్ర-కడప: పులివెందులలోని శిల్పారామంలో ఆదివారం సాయంత్రం సమ్మర్ క్యాంప్ ముగింపు వేడుక కార్యక్రమంలో భాగంగా పరిపాలనాధికారి సుధాకర్, సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. మాస్టర్ రాజా, రాజా కళా నిలయం, పులివెం దుల వారి శిష్య బృందంచే జానపద, శాస్త్రీయ అలాగే వెస్టర్న్ నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. కార్యక్రమంలో వైసీపీ వేముల మండల కన్వీనరు నాగేళ్ల సాంబశివారెడ్డి, నారాయణ పాఠశాల ప్రిన్సిపల్ సునీత రెడ్డి, నృత్య శిక్షకుడు రాజా, రాజు పాల్గొన్నారు.

అన్నదానం గొప్పది

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: అన్ని దానాల్లో కెల్ల అన్నదానం గొప్పదని సీమాంధ్ర బీసీ సంక్షేమసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చల్లా రాజగోపాల్ పేర్కొన్నారు. ఆదివారం పౌర్ణమి సంధర్భంగా టూటౌన్ బైపాస్ వద్ద గల చిన్నమ్మ-పెద్దమ్మ తల్లి చెట్లు వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చల్లా రవి, మూగబోయిన రామయ్య, శ్రీనివాసులు, నాగప్రసాదు, బండి ప్రసాదు, ఏసునాధరెడ్డి, ఈశ్వర్ రెడ్డి, గంగాధర్ పాల్గొన్నారు.

యువనేతను కలిసిన మీ-సేవ నిర్వాహకులు

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు నియోజకవర్గం భూమయ్యపల్లెలో మీ-సేవా నిర్వాహకులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా రాష్ట్రవ్యాప్తంగా 11వేలమంది సుమారు రూ.2లక్షలు వెచ్చించి 2011 నుంచి మీ-సేవ కేంద్రాలు నిర్వహిస్తూ ఉపాధి పొందుతున్నాము. వైసిపి ప్రభుత్వం వచ్చాక సచివాలయ వ్యవస్థను ఏర్పాటుచేసి, మీ-సేవ కేంద్రాల్లో ఇచ్చే సర్టిఫికెట్లు చెల్లవని చెప్పడంతో మా ఉపాధి పోయింది.కనీసం సచివాలయ ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చేటప్పుడు మీ-సేవ నిర్వాహకులకు ఎటువంటి వెయిటేజి ఇవ్వలేదు. మీ-సేవ అసోసియేష న్ తరపున మేము కోర్టుకు వెళ్లగా, మా సేవలను వినియోగించుకోవాలని తీర్పు చెప్పింది. అయినప్పటికీ ఖాతరుచేయకుండా మా వద్ద 500 సర్వీసులను తొలగించి, 100 సర్వీసులు మాత్రమే పునరుద్ధరించారు. ప్రస్తుతం కొన్ని మీ-సేవ కేంద్రాల్లో రోజుకు రూ.200 కూడా రాని పరిస్థితి నెలకొంది. ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్ పాదయాత్ర సమయంలో మాకు అండగా ఉంటామని చెప్పి, అధికారంలోకి వచ్చాక వదిలి వేశారు. మీరు అధికారంలోకి వచ్చాక కోర్టు ఉత్తర్వులు అమలుచేసి, మాకు న్యా యం చేయాలని కోరారు.. నారా లోకేష్ మాట్లాడుతూ మాట తప్పడం, మడమతిప్పడం ముఖ్య మంత్రి జగన్ కు వెన్నతో పెట్టిన విద్య అని, గత టిడిపి ప్రభుత్వం మీ-సేవ కేంద్రాల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలందించామని, టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మీ-సేవ కేంద్రాల సేవలను మరింత సమర్థవంతంగా వినియోగించుకొని ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామన్నారు.

విద్యార్థికి ల్యాప్‌ట్యాప్ వితరణ



విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పేద విధ్యార్థిని ఉన్నత చదు వులు అభ్యసించేందుకు ల్యాప్‌ట్యాప్ ను చల్లా రాజగోపాల్ వితరణగా అందచేశారు. సోముల వారి పల్లెకు చెందిన బీటెక్ రెండవ సంవ త్సరం విద్యను అభ్యసిస్తున్న సుమిత్ర అనే విధ్యార్థినికి రూ.48వేలు విలువ గల వెనోవో ల్యాప్‌టాప్ ను ఉచితంగా అందచేశారు. ఈ సంధర్భంగా చల్లా రాజగోపాల్ మాట్లాడుతూ పేత విద్యార్థుల విధ్యాభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మూగబోయిన రామయ్య పాల్గొన్నారు.

విశాలాంధ్ర

అన్నమయ్య జిల్లా



ఉమ్మడి జిల్లాలో.. పాలిట్రిక్స్..!

- ఎన్నికల అస్త్రాలను సంధిస్తున్న నేతలు - సరికొత్త హామీలతో సిద్ధమవుతున్న పార్టీ నేతలు - జనం మధ్యకే నేతలంతా పరుగు
- వైసిపి సిట్టింగుల్లో సర్వే గుబులు - తెలుగుదేశంలో పొత్తు సస్పెన్స్ - పొత్తు కుదిరితే సర్దుబాటుపై సమాలోచనలు
- ప్రజాక్షేత్రంలోకి జనసేన ప్లాన్ - ఓటర్ల భిన్నమైన మనస్తత్వంపై అంచనాలు - మసకబారుతోన్న ఎమ్మెల్యేల ప్రతిష్ట
- అధికార పార్టీ ఎమ్మెల్యేల్లో ఆసక్తికర చర్చ

విశాలాంధ్ర -రాజంపేట: ఏ క్షణమైనా ఎన్నికలు రావచ్చు.. సిద్ధంగా ఉండండి అని అధికార, ప్రతిపక్ష అధినేతలు ఇస్తున్న సంకేతాలతో నియోజకవర్గ నేతలు ఎన్నికల అస్త్రాలను రెడీ చేసుకుంటున్నారు. రాష్ట్ర రాజకీయాలను శాసించే ఉమ్మడి కడప జిల్లాలో ఇప్పటికే అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి, జనసేన, బిజెపి నేతలు, కార్యకర్తల్లో ఎన్నికల ఊపు తీసుకొస్తున్నారు. జిల్లాల కాస్త పార్లమెంట్ నియోజక వర్గం స్థాయికి కుదింపు జరగడంతో పార్టీల పని మరింత సులభమైంది. ప్రధానంగా మూడు పార్టీల అధినేతలు తరచూ నియోజక వర్గాల వారీగా సమీక్షలు నిర్వహిస్తూ లోపాలను సరిదిద్దుకొనే పనిలో నిమగ్నమయ్యారు.గత కొద్దిరోజులుగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఉమ్మడి కడప జిల్లాల నుంచి కొంతమంది నేతలను ప్రత్యేకంగా పిలిపించుకుని పరిస్థితి సమీక్షించినట్లు సమాచారం.ఇందుకు ఏమి తీసుపోని విధంగా ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు సైతం ఉమ్మడి కడప జిల్లా నేతలతో వేరువేరుగా సమీక్షలు నిర్వహిస్తూ లోపాలను సరి చేసుకునే దిశగా కసరత్తు జరుగుతున్నట్లు తెలుస్తోంది.

రానున్న 2024 అసెంబ్లీ ఎన్నికలు దాదాపు అన్ని ప్రధాన పక్షాలకు జీవన్మరణం కానున్నడంతో ఇప్పటి నుంచే వ్యూహ ప్రతివ్యూహాలు, మాటల్లో ఎదురు దాడులు, ఆరోపణలు, ప్రత్యారోపణలు, విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఇప్పటికే అధికార పార్టీ వైసిపి గడపగడపకు, తెలుగుదేశం పార్టీ బాదుడే బాదుడు, జనసేన ప్రజా పోరు పేరిట ప్రజల ముందుకు వెళుతున్నాయి.రాష్ట్ర రాజకీయాలను శాసించే ఉమ్మడి కడప, అన్నమయ్య జిల్లాలో ఈసారి ఓటర్లు భిన్నమైన మనస్తత్వంతో ఉన్నారని, ఫలితాలు కూడా ఆ దిశగానే ఉండబోతున్నాయనే సంకేతాలు అన్ని పార్టీల్లో గుబులు రేపుతున్నాయి. ఒకరికి మించి ఒకరు దూకుడు ప్రదర్శిస్తున్నారు.జిల్లా విభజన జరిగిన ఉమ్మడి కడప జిల్లాలో రాజకీయం ఇప్పటికే రసవత్తంగా మారుతోంది. దీంతో ఉమ్మడి జిల్లాలోని 13 నియోజకవర్గాల్లోనూ నువ్వా..నేనా అన్నట్లుగా రాజకీయ వాతావరణం పదునెక్కుతోంది. దీనికి తోడు అధికార వైసిపి ముంగిట సర్వేల భయం పట్టుకుంది. సిట్టింగ్ నేతలు అంతా ఐ ప్యాక్ గుప్పెట్లో ఉన్నట్లు సమాచారం. ముఖ్యమంత్రి జగన్ సైతం పార్టీ సమీక్షల్లో ఐ ప్యాక్ నుంచి వచ్చిన సమాచారాన్నే నివేదిస్తూ పనితీరు బాగాలేదు. గడపగడపకు వెళ్ళండి.. వెళ్లకపోతే మిమ్మల్ని మార్చేస్తా అంటూ ఇప్పటికే హెచ్చరికలు జారీ చేశారు. ఇంతకుముందు కూడా గడపగడపకు వెళ్ళని ఒక ఎమ్మెల్యే పేరు బహిరంగంగానే ప్రస్తావిస్తూ ఇది ఏమాత్రం తగదు, సరిదిద్దు కోండి అంటూ సూచించారు. ఐ ప్యాక్ సర్వేలు ఎమ్మెల్యేలను కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ఒక సమాచారం ప్రకారం ఉమ్మడి జిల్లాలో ఇద్దరినుండి ముగ్గురి వరకు సిట్టింగ్ లను మార్చేస్తారని, వారి స్థానంలో కొత్త ముఖాలను పెడతారని ఇప్పటి నుంచే ప్రచారం జోరుగా సాగుతోంది. ఎన్నికలకు ఇంకా ఏడాది సమయం ఉండగానే ఇలాంటి పరిస్థితులు నెలకొనడంతో అధికారపక్షంలో హైరానా నెలకొంది.

కత్తులు దూస్తున్న ప్రతిపక్షాలు: అధికార పక్ష వైసిపి దూకుడును నిలువరించేందుకు మిగతా పక్షాలన్నీ కత్తులు దుస్తున్నాయి. ప్రధాన ప్రతిపక్షం తెలుగుదేశం ఇప్పటికే దాదాపు అన్ని నియోజక వర్గాల్లోనూ ఊపందుకుంది.వివిధ వర్గాల సమీకరణలో జోరు పెంచింది. అందరిని కలుపుకుని పోవడంతో పార్టీ నియోజకవర్గ ద్వితీయ శ్రేణి నాయకులు చొరవ చూపుతున్నారు.దాదాపు అన్ని నియోజకవర్గాల్లోనూ పార్టీ భారీగా పుంజుకున్నట్లు తెలుస్తోంది. టీడీపీ సీనియర్ నాయకులు రానున్న ఎన్నికల్లో సైకిల్ జెండాను ఎగరవేసేందుకు ఇప్పటినుంచే విరామం లేకుండా శ్రమిస్తున్నారు.

పొత్తు ఖాయమనే సంకేతాలు: ఇప్పటికే రాజకీయంగా ఓట్లు చీలిక జరగకూడదని జనసేన అధిపతి పవన్ కళ్యాణ్ ఆశిస్తున్నారు. దీనికి తగ్గట్టుగానే పార్టీల మధ్య ఈసారి పొత్తు ఖాయమనే సంకేతాలు ఈమధ్య మరింత బలపడ్డాయి.బిజెపి మాత్రం తమ ప్రయాణం జనసేనతో కలిసేనని పదే పదే చెబుతోంది.జనసేన మాత్రం ఈ విషయాన్ని ప్రత్యక్షంగా చెప్పకపోయినా ఇంకోవైపు తెలుగుదేశంతో పొత్తుకు అవకాశాలు ఉన్నాయని విశ్వాసంతో పార్టీ నేతలు ఉన్నారు. ఉమ్మడి జిల్లాలో ఎక్కడ ఇద్దరు కలిసినా తెలుగుదేశం, జనసేన పొత్తు పైనే చర్చించుకోవడం విశేషం.

ప్రజాపోరాటాలతోనే బీజేపీకి అడ్డుకట్ట

సీపీఐ జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు

విశాలాంధ్ర- బి.కొత్తకోట: కేంద్రంలో బిజెపి ప్రభుత్వ మతోన్మాద శక్తికి అడ్డుకట్ట వేయాలంటే కేవలం ప్రజా పోరాటల ద్వారానే సాధ్యమని సిపిఐ జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు అన్నారు ఆదివారం సిపిఐ తంబళ్లపల్లి నియోజక వర్గం కార్యవర్గ సమావేశం స్థానిక కార్యాలయం నందు ఆ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి మనోహర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పి ఎల్ నరసింహులు హాజరై ఆయన మాట్లాడుతూ బిజెపి ఆర్ఎస్ఎస్ కను సన్నలలో దేశాన్ని పరిపాలిస్తున్న బిజెపి మణిపూర్ రాష్ట్రంలో మత ఘర్షణలు చిచ్చుపెట్టి వందలాది ప్రజలు ప్రాణాలు బలిగొన్నదని హి జాబ్ సమస్యను లేవనెత్తి ముస్లింలలో అభద్రత భవాని రెచ్చగొట్టి హిందూ మతన్మాదాన్ని ప్రేరేపిస్తుందని విమర్శించారు అనంతరం రాష్ట్ర సమితి సభ్యులు టి కృష్ణప్ప మాట్లాడుతూ బిజెపితో దోస్తీ కట్టడానికి అటు వైసీపీ టీడిపి రెండు కూడా పోటీపడి పడీ వెంపర్లాడుతున్నాయని ఆంధ్ర రాష్ట్రానికి బిజెపి ఏమి వరగపెట్టారని వీరు ఎలా వ్యవహరిస్తున్నారో రాష్ట్ర ప్రజలకు చెప్పాలని అన్నారు ఈ సమావేశంలో నియోజకవర్గపు కార్యవర్గ సభ్యులు ఎస్ బషీర్ ఖాన్ ఎం అష్రఫ్ అలీ. కే అంజన్నప్ప. పి శంకర. ఎస్ తంబయ్య శెట్టి జే ఆనంద .పి జవహర్ బాబు. హెచ్ షమీవుల్ల ఎం గంగులప్ప కె రమేష్ రెడ్డి .తదితరులు పాల్గొన్నారు.

కన్యకా పరమేశ్వరి విగ్రహ ప్రతిష్టలో ఎమ్మెల్యే

విశాలాంధ్ర -గుర్రంకొండ: మండలంలోని తరిగొండ గ్రామంలో వెలసిన కన్యకా పరమేశ్వరి విగ్రహ ప్రతిష్ట లో ఆదివారం పీలేరు శాసనసభ్యులు చింతల రామచందర్ రెడ్డి పాల్గొన్నారు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆర్యవైశ్యులు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డికి మర్యాదపూర్వకంగా శాలువా కప్పి అమ్మవారి ప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శివానందరెడ్డి మండల ప్రత్యేక ఆహ్వానితులు యోగేంద్ర అలియాస్ అప్పల మరి మాకులపల్లి సర్పంచ్ మస్తాన్ రెడ్డి జ్యోతి రెడ్డి ప్రకాష్ రెడ్డి ఆర్యవైశ్య అధ్యక్షులు సురేష్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఈస్ట్ కోస్ట్ రైల్వేస్, భువనేశ్వర్‌లో ఇంటర్న్‌షిప్‌కు ఎంపిక

విశాలాంధ్ర-మదనపల్లి: మదనపల్లె నందు మెకానికల్ ఇంజనీరింగ్ విభాగము లో బి.టెక్ మూడవ సంవత్సరము చదువుతున్న 30 మంది విద్యార్థులు ఈస్ట్ కోస్ట్ రైల్వేస్, భువనేశ్వర్ లో ఇంటర్న్షిప్ కు ఎంపిక అయినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ తెలిపారు. ఒక నెల పాటు ఈ విద్యార్థులు ఇంటర్షిప్ లో పాల్గొంటారని ఆయన అన్నారు. రైల్వేస్ జరిగే పనితీరును మరియు అందులో వాడే పరికరాల పై ఈ విద్యార్థులు పనిచేస్తారని ఆయన అన్నారు. ఎంపిక అయిన విద్యార్థులను కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్, విభాగాధిపతి డాక్టర్ ముప్పా లక్ష్మణ రావు, ప్లేసెమెంట్ ఆఫీసర్ ద్రుపద్ వర్మ, అధ్యాపకులు, విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

వారాహి యాత్రతో వైసీపీ నేతల గుండెల్లో గుబులు

విశాలాంధ్ర- మదనపల్లి రూరల్: పవన్ కళ్యాణ్ వారాహి యాత్ర ప్రారంభం కానున్న నేపథ్యంలో వైసీపీ నేతల గుండెల్లో గుబులు పట్టుకుందని, జూన్ 14 నుండి పవన్ కళ్యాణ్ వారాహి యాత్ర ప్రారంభం కావడంతో ప్రజల్లో కొత్త ఆశలు చిగురిస్తున్నాయని, జనసేన పార్టీ ఆఫీస్ లో జన సేన రాయలసీమ కో కన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరి అన్నారు. వారాహి యాత్ర కోసం మదనపల్లి నియోజకవర్గం నుండి నిరంతరం 10 మంది వాలంటీర్స్ వెళుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటీ విభాగ నాయకులు జగదీష్, మదనపల్లి రూరల్ అధ్యక్షులు గ్రానైట్ బాబు, సనా ఉల్లా, రెడ్డెమ్మ, కుమార్, జనర్దన్, లక్ష్మీపతి, మోహన, నాగ, నవాజ్, శేఖర, హరికృష్ణ, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక అలంకరణలో నల్ల గంగమ్మ తల్లి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: దేవర రాయి నల్ల గంగమ్మ తల్లి ఏరువాక పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక అలంకరణలో ఆదివారం భక్తులకు దర్శనం ఇచ్చారు. మహిళలు, భక్తులు విశేషంగా అమ్మవారిని దర్శించుకుని బోనాలు సమర్పించారు. వేకువ జామునుంచే భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కుబడులు తీర్చుకున్నారు. వర్షాలు కురిసి పాడి పంటలతో గ్రామం దేశం సుభిక్షంగా ఉండాలని అమ్మవారికి ఏరువాక పౌర్ణమి పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వేసవి శిక్షణ శిబిరాలు విజయవంతం చేయాలి

విశాలాంధ్ర - రామాపురం : జిల్లా గ్రంథాలయ సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించే వేసవి శిక్షణ శిబిరాలు విజయవంతం చేయాలని కడప జిల్లా గ్రంథాలయ సంస్థ జిల్లా కార్యదర్శి అమీరు ద్దీన్ చెప్పారు. ఆదివారం నాడు మండల కేంద్రమైన రామాపురంలో ని శాఖ గ్రంథాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మే నెల ఆరవ తేదీ నుంచి ఈ నెల 11వ తేదీ వరకు జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో పనిచేస్తున్న శాఖా గ్రంథాలయాల్లో వేసవి శిక్షణ శిబిరాలు నిర్వహించడమైందని ఈ శిక్షణ శిబిరాల్లో విద్యార్థులు ఎక్కువగా పాల్గొంటున్నారని చెప్పారు విద్యార్థులకు పాఠశాలలు కళాశాలలు సెలవులు ఇచ్చిన దృశ్య వారి సమయం వృధా కాకుండా ఉండేందుకు స్థానికంగా ఉన్న గ్రంథాలయాలను వినియోగించుకోవాలని ఇలా వినియోగించుకోవడం వల్ల విద్యార్థుల మేధాశక్తి పెంపొందించుకోవడమే కాకుండా సమయం వృధా కాకుండా పుస్తక పఠనం చేసినట్లు అవుతుందని చెప్పారు. వేసవి శిక్షణ శిబిరాల్లో ప్రతిరోజు ఏఏ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని స్థానిక గ్రంథాలయ అధికారి సూర్యనారాయణరెడ్డిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రంథాలయం లోని పలు రికార్డులు తనిఖీ చేశారు. గ్రంథాలయానికి వచ్చిన పిల్లలతో కాసేపు ముచ్చ టించారు ఈ ఈ సందర్భంగా ప్రతిరోజు గ్రంథాలయానికి రావాలని పిల్లలకు సూచిం చారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి సూర్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

కొత్తపేట వీధిలో ఆర్వో ప్లాంట్ ప్రారంభం

విశాలాంధ్ర-పీలేరు : స్థానిక మండల కేంద్రంలోని కొత్తపేట వీధినందు గల ఆర్వో ప్లాంట్ ను మండల ఎంపీపీ వేంపల్లి నూర్జహాన్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల నిధులతో కట్టినటువంటి ఆర్వో ప్లాంట్ ను కొత్తపేట వీధి పరిసర ప్రాంత ప్రజలకు అనుగుణంగా ఆరోగ్యపరంగా ఉండాలనే సదుద్దేశంతో ప్రజలకు అందుబాటులో ఉండాలనే సద్దుదేశంతో ఈ ప్లాంట్ ను కట్టడం ప్రారంభించడం జరిగిందని సంబంధిత ప్రజలు ఈ యొక్క సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పద్మజా , ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి వి హరి, కలికిరి పంచాయతీ ఉపసర్పంచ్ నూరినిషా గారు, మైనార్టీ యువ నాయకులు వేంపల్లి ఖాదరవల్లి, వేంపల్లి ఫయాజ్, వేంపల్లి బావాజీ, కేఎంఆర్ బావజాన్, మధు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చేత వేరుశనగ విత్తన పంపిణీ

విశాలాంధ్ర -రామసముద్రం: మదనపల్లి శాసనసభ్యులు నవాజ్ బాషాచే మూగవాడి రైతు భరోసా కేంద్రం నందు జరుగు సబ్సిడీ వేరుశనగ విత్తన కాయల పంపిణీ చేయనున్నట్లు ఏవో మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం మాట్లాడుతూ ఇప్పటికే మండల వ్యాప్తంగా వేరుశన కాయలు వచ్చాయని రైతులకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

రహదారిపై కంకర తొలగించాలని వేడుకోలు

విశాలాంధ్ర -రాజంపేట: మండల కేంద్రంలోని ఊటుకూరు గ్రామపంచాయతీలో ప్రాథమికోన్నత పాఠశాల వద్ద రోడ్డుకు అడ్డంగా ఉన్నటువంటి కంకరను తొలగించాలని చుట్టుపక్కల ఉన్నటువంటి స్థానికులు వేడుకుంటున్నారు. ప్రజల సౌకర్యార్థం గత ఆరు నెలల క్రితం వీధిలో సీసీ రోడ్డు వేసేందుకు రోడ్డుపై కంకర తోలడం జరిగిందని,నెలలు గడుస్తున్న సిమెంట్ రోడ్డు వెయ్యలేదని స్థానికులు విమర్శిస్తున్నారు. దీంతో రాత్రి వేళల్లో విషపురుగులు ఇండ్లలోకి వస్తున్నాయని చుట్టుపక్కల ఉన్నటువంటి స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై సచివాలయ సిబ్బందికి, రెవెన్యూ అధికారులు దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డుకు అడ్డంగా ఉన్నటువంటి కంకరను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: సంబేపల్లె మండల పరిధిలోని రౌతుకుంట గ్రామం కుంట కింద పల్లి కి చెందిన ఇంజేటి ప్రసాద్ (35) అనుమానాస్పద స్థితిలో ఆదివారం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల వివరాల మేరకు ఆదివారం ఉదయం గ్రామ సమీపంలోని పొలాల కంపచెట్ల మధ్య ప్రసాద్ మృతదేహాన్ని గ్రామస్తులు గుర్తించారు. ఈ విషయాన్ని గ్రామస్తులు కుటుంబీకులకు తెలపడంతో మృతదేహాన్ని తీసుకువెళ్లారు. మృతి చెందిన విషయాన్ని పోలీసులకు సమాచారం తెలియజేయడంతో పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాయ చోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడికి ఇరువురు కుమార్తెలు ఒక కుమా రుడు ఉన్నట్లు బంధువులు తెలిపారు. మృతుడి భార్య జీవనోపాధి కోసమై సంవత్సరం క్రితం కువైట్ కి వెళ్ళినట్లు బంధువులు తెలిపారు. అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

జాతరలో పాల్గొన్న టీడీపీ నేత చమర్తి

విశాలాంధ్ర - రాజంపేట: మండల కేంద్రంలోని ఊటుకూరు గ్రామపంచాయతీలో వెలసిన శ్రీశ్రీశ్రీ అంకాల పరమేశ్వరిదేవి ఉత్సవాలకి ఆలయ నిర్వాహకులు ఆహ్వానం మేరకు ప్రముఖ విద్యావేత్త సీనియర్ నాయకులు చమర్తి జగన్మోహన్ రాజు ముఖ్యఅతిథిగా పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు.అంతకముందు రాజంపేట పట్టణం నుంచి ఊటు కూరు వరకు టిడిపి మండల పార్టీ ఉపాధ్యక్షులు ఆర్.సతీష్ రాజు మరియు విష్ణువర్ధన్ రాజు ఆధ్వర్యంలో యువత పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించి, స్థానికులతో కలిసి భారీగా బాణాసంచా కాలుస్తూ చమర్తి జగన్ మోహన్ రాజుకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ రెడ్డి, సాంబారు లక్ష్మీనారాయణ, వేల్పుల బాల,మలిశెట్టి కిరణ్, ఉప్పలపాటి సుబ్రహ్మణ్యం రాజు, శ్రీనివాస రాజు, గణేష్ రాజు, శివప్రసాద్ రాజు, సాయి వర్మ, కరుణాకర్ రాజు, శేషారెడ్డి విజయకుమార్ నాయుడు, కొమ్మి సాంబ శివయ్య నాయుడు, వెంకటేష్ యాదవ్, నాగేంద్ర, ఎన్టీఆర్ కాలనీ జెల్లీ దుర్గ, సూర్యనారాయణ రాజు, వినోద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఒడిస్సా దుర్ఘటనపై సుప్రీంకోర్టు జడ్జిచే విచారణ జరిపించాలి

విశాలాంధ్ర- మదనపల్లి : ఒరిస్సా రాష్ట్రంలోని బాలాసోర్ ప్రాంతంలో శుక్రవారం రాత్రి జరిగిన ఘోర రైలు ప్రమాదానికి, బాధ్యతా రాహిత్యమైన మోదీ ప్రభుత్వ విధానాలలే కారణమని విడుదలై చిరుతైగల్ కట్చి (వీసీకే పార్టీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీటీయం శివప్రసాద్ ఆరోపించారు. శుక్రవారం రాత్రి బాలాసోర్ ప్రాంతంలో జరిగిన హృదయ విధారకమైన ఈ దుర్ఘటన మన రైల్వే శాఖలో నెలకొన్న లోపభూయిష్టమైన ట్రాక్ మేనేజ్మెంట్, ట్రాక్ సేఫ్టీలను తేటతెల్లం చేసిందని అయన చెప్పారు. బాలాసోర్ రైలు ప్రమాద దుర్ఘట నపై సుప్రీంకోర్టు న్యాయమూర్తి చేత విచారణ జరిపించి, బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అయన డిమాండ్ చేశారు. మృతుల కుటుంబాలకు వీసీకే పార్టీ తరపున ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు 50లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా తోటు ఆ కుటుంబంలోని ఒక్కరికి ప్రభుత్వ శాశ్వత ఉద్యోగం ఇవ్వాలని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించడంతోపాటు తీవ్రమైన గాయాలున్న వారికి 25 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని ప్రభుత్వాన్ని అయన డిమాండ్ చేశారు.

30 మంది కంటి రోగులకు ఆపరేషన్లు

విశాలాంధ్ర- రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణ పరిధి లోని చెన్నముక్కపల్లె గ్రామంలో గల లయన్స్ కంటి ఆసు పత్రిలో ఆదివారం జరిగిన కంటి వైద్య శిబిరంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 36 మంది కంటి రోగులకు ఆపరేషన్లు నిర్వహించారు. ఈ సందర్భంగా రాయచోటి నియోజకవర్గంతో పాటు అన్నమయ్య జిల్లా పరిధిలోని రాజంపేట, రైల్వే కోడూరు, యర్రావారిపాలెం, కేవీ పల్లి, కలికిరి, కలకడ, గుర్రంకొండ, పెద్దమండెం, కదిరి, పులివెందుల, చక్రాయపేట తదితర ప్రాంతాల నుండి వచ్చిన 60 మంది కంటి రోగులకు పరీక్షల నిర్వహించిన కంటి వైద్యులు అందులో అర్హులైన 36 మంది కంటి రోగులకు ఆపరేషన్లు చేశారు. అలాగే గతంలో ఆపరేషన్ చేయించుకున్న 54 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా అద్దాలు, మందులు పంపిణీ చేశారు. అలాగే ఆపరేషన్ కోసం వచ్చిన రోగులతో పాటు వారికి సహాయంగా వచ్చిన వారికి కూడా భోజనం వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ కంటి ఆసుపత్రి చైర్మన్ వై.వి.ఆర్ స్వరూప గుప్తా, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లయన్ చెన్నూరు అన్వర్ భాష, ఏపీఐఐసీ డైరెక్టర్ శ్రీనివాసులురెడ్డి, కంటి వైద్యులు సురేష్ బాబు, మహాలక్ష్మి, భార్గవి, ఆప్తాలిక్ అసిస్టెంట్ మూలి రాజగోపాల్ రెడ్డి, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ అవధూత నారాయణస్వామి వార్షికోత్సవం

విశాలాంధ్ర- రామాపురం : మండ లంలోని సుద్దమల్ల పంచాయతీ ఓబుల్ రెడ్డి గారి పల్లెలో వెలసిన శ్రీ అవధూత నారాయణస్వామి 74వ వార్షికోత్సవ ఉత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి ప్రత్యేక పూజలు పూర్ణ హారతి పూజలు నిర్వహించారు. బెంగళూరు చెందిన వేద పండితులచే అభిషేకాలు, పూజలు హెూమాలు నిర్వహించారు మహిళలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని దేవునికి పూజలు చేశారు. రాత్రి శ్రీ సత్య సాయి జిల్లా కదిరి చెందిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర కళా నాట్య మండలి ఆధ్వర్యంలో సాసవల చిన్నమ్మ కథ నాట్య రూపంలో ప్రదర్శించబడుతుందని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి గ్రామంలోని కాకుండా పలు గ్రామాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యల హాజరై దేవునికి పూజలు నిర్వహించారు.

రైలు ప్రమాద కుటుంబాలను కేంద్రం ఆదుకోవాలి

విశాలాంధ్ర-పీలేరు : ఒడిశా రాష్ట్రంలోని బాలాసోర్ సమీపంలో జరిగిన కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రమాదం కుటుంబాలను కేంద్ర బిజెపి ప్రభుత్వం ఆదుకోవాలని దళిత బహుజన స్టూడెంట్ స్టూడెంట్ బద్దె భాను ప్రకాష్ డిమాండ్ చేశారు. ఆదివారం అయన స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఒడిస్సా రాష్ట్రంలోని రైలు ప్రమాదంపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి అందుకు బాధ్యులయిన వారిపై కఠిన చర్యలు తీసుకుని గాయాలు పాలైన క్షత్రాత్రులకు మెరుగైన వైద్య అందించాలన్నారు.రైలు ప్రమాద ఘటనలో 233 మందికి పైగా చనిపోయారని తాజా సమాచారం అన్నారు.రైలు ప్రమాదంలో వేలాదిమంది క్షతగాత్రులైనట్లు ప్రచార మాధ్యమాల్లో చూస్తుంటే గుండె తరుక్కుపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఘటనకు కారణమైన రైల్వే అధికారులు తక్షణమే సస్పెండ్ చేసి,చనిపోయిన కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి 50 లక్షల రూపాయలు ఎక్స్‌ప్రేషియా ఆ కుటుంబాల్లోనే ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో దళిత బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ నియోజవర్గం మహేష్ రాజు శశి గోపి పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిభిరం అభినందనీయం

విశాలాంధ్ర- గాలివీడు: నిరుపేదల సౌకర్యార్థం గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్యశిభిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని వైస్ ఎంపీపీ మిట్టపల్లి యదుభూషన్ రెడ్డి పేర్కొన్నారు.ఆదివారం మండలకేంద్రం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో రాయచోటి పట్టణంలోని భారత్ హాస్పిటల్ వారు ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిభిరానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో కార్పొరేట్ వైద్యం ఖరీదైన తరుణంలో సేవాదృక్పదంతో గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేదలకు ఉచిత వైద్యశిభిరాన్ని ఏర్పాటు చేసి మందులు పంపిణీ చెయ్యడం అభినందనీ యమన్నారు.అనంతరం వైద్యశిభిరం నిర్వాహకులు డా.భరత్ కుమార్ మాట్లాడుతూ వైద్యవృత్తిని చేపట్టడం చాలా అరుదుగా వచ్చే అవకాశం అని అలాంటిది నిరుపేదలకు వైద్యం అందించే సమయంలో వారి ఆర్థిక స్థితిగతుల దృష్ట్యా మానవీయ కోణంలో వైద్యసేవలు అందించడం వైద్యులుగా తమ కనీస బాధ్యత అన్నారు.అనంతరం వైద్యశిభిరానికి వచ్చిన రోగులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులను పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో నులివీడు సర్పంచ్ ఉమాపతి రెడ్డి,మైనార్టీ యువ నాయకులు నిజాముద్దీన్,వైకాపా నాయకులు సుబ్బారెడ్డి,బీజేపీ మండల అధ్యక్షుడు గొట్లమిట్ల శ్రీనువాసులు,వైద్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

లినెన్ మార్ట్ ప్రారంభోత్సవంలో సుగవాసి ప్రసాద్ బాబు

విశాలాంధ్ర- రాయచోటిటౌన్: రాయచోటి పట్టణం కొత్తపేట రోడ్ రాజు స్కూల్ దగ్గర షేక్ మహమ్మద్, సుబ్బారెడ్డిలు నూతనంగా ఏర్పా టు చేసిన లినెన్ మార్ట్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు, రాయచోటి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు పాల్గొన్నారు. దేవునికి టెంకాయ కొట్టి యజమానులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

గంగమ్మకు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర- లక్కిరెడ్డిపల్లి : ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రజలు, రైతులు సుభిక్షంగా ఉండేలా చూడాలి తల్లి అంటూ మండలంలోని అనంతపురం గంగమ్మ దేవతకు ఆదివారం అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ నరసింహారెడ్డి, ఈవో రవీంద్ర రాజులు అమ్మవారి దర్శనాన్ని కల్పింపజేసి పూజారులు తీర్థప్రసాదా లను అందజేసి, ఆయనను దుశ్శాలువతో సత్కరింపజేశారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ అమీర్, ఎంపీటీసీలు లక్ష్మీనారాయణ, జగన్మోహన్ రెడ్డి, ఉపసర్పంచ్ సంజీవరెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు చిన్న వెంకటరమణ, వెంకటరామిరెడ్డి, ఆలయ పూజారులు, తదితరులు పాల్గొన్నారు.

ఏపీ గిరిజన సమాఖ్య రాష్ట్ర 3వ మహాసభలను విజయవంతం చేయండి

- పాలకులు మారుతున్నా గిరిజనుల స్థితిగతులు మారలేదు
- మహాసభల కరపత్రాలు విడుదల

విశాలాంధ్ర-పీలేరు : ఈ నెల జూన్ 27-30 వరకు మూడు రోజుల పాటు జిల్లా కేంద్రం అయిన రాయచోటి పట్టణంలో జరిగే ఏపీ గిరిజన సమాఖ్య రాష్ట్ర 3వ మహాసభలను విజయవంతం చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ)జిల్లా కార్యవర్గ సభ్యులు, పీలేరు నియోజకవర్గ ఇన్చార్జి యం.సాంబశివ కోరారు. ఆ మేరకు ఆదివారం కెవి పల్లి మండలం జిల్లేలమంద పెద్ద బిడికీ లో మహాసభ కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి75. సంవత్సరాలు అవుతున్నా అడవి బిడ్డల ఆక్రందనలు రోజు రోజుకు మరింత పెరిగిపోతున్నాయని, పాలకులు ప్రభుత్వాలు మారుతున్న గరిజనులు నివసించే ప్రాంతాల్లో అభివృద్ధి శూన్యం అన్నారు.ప్రకృతి సిద్ధ అటవీ ఉత్పత్తుల సేకరణకు పోయే గిరిజనులపై అనునిత్యం అటవీ అధికారులు, పోలీసులు స్మగ్లింగ్,దొంగతనాల కేసుల్లో ఇరికించి జైళ్ళపాలు చేస్తు ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు.జిల్లాలో ఉన్న గిరిజనులకు ప్రభుత్వ మిగులు భూములు పంచాలని గిరిజన తాండాలను అభివృద్ధి చేయాలని,అటవీ సంపదమీద ఆధారపడి జీవిస్తున్న గిరిజనులకు అటవీ శాఖ అధికారులు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, పోలీసులు అటవీ శాఖ అధికారులు అక్రమంగా కేసులు పెట్టి ఇబ్బంది పెట్టడం మానుకోవాలని కోరారు.జూన్ 27-30 మూడు రోజుల పాటు రాయచోటి పట్టణంలో జరిగే మహాసభల్లో గిరిజనులు వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ పీలేరు నియోజకవర్గ సహాయ కార్యదర్శి నరసింహులు, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి వేణుగోపాల్ రెడ్డి, ఏపీ గిరిజన సమాఖ్య నాయకురాలు ఏఐఎస్ఎఫ్ నాయకులు మదన్ గోపాల్ రెడ్డి ఈశ్వరి,రెడ్డి నాయక్,రాజ శేఖర్,వీరనాగయ్య నాయక్,రెడ్డమ్మ,సాయమ్మ, నాగేశ్వర నాయక్, తదితరులు పాల్గొన్నారు.

మదనపల్లి ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది బాధ్యతాయుత విధులు..

విశాలాంధ్ర- మదనపల్లి: మదనపల్లి సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ శ్రీ కేశప్ప అన్నమయ్య జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు వారి ఆదేశాల మేరకు మదనపల్లి పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని ట్రాఫిక్ విభాగానికి ఎస్పీ గారు 20 మంది ప్రత్యేక సిబ్బందిని నియమించారని.సిబ్బంది అందరూ కూడా సమయపాలన క్రమశిక్షణ పాటించి ట్రాఫిక్ విధులను సక్రమంగా పాటించాలని ప్రధాన ప్రాంతాలలో ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని ప్రజలతో మర్యాదపూర్వకంగా మెలగాలని ఎలాంటి అవినీతికి పాల్పడ రాదని విధి నిర్వహణలో టర్న్ అవుట్ కలిగి ఉండి అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించి పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆయన సూచించారు ఈ సందర్భంగా మదనపల్లి సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయంలో ఎస్పీ ఆదేశాల మేరకు పలు సూచనలు అందజేశారు పట్టణంలో ఎవరైనా విఐపి లు పర్యటించే సమయంలో కానీ న్యాయమూర్తులు ప్రయాణించేటటువంటి బెంగళూరు రోడ్డు కోర్టు పరిసర ప్రాంతాలలో ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు లేకుండా చూసుకోవాలని ఆయన తెలియజేశారు. వేసవికాలం దృష్ట్యా ట్రాఫిక్ సిబ్బందికి ఆయన ఎండ వేడిని తట్టుకునేందుకు గాను ప్రత్యేకమైన టోపీలను అందజేశారు.వేసవి దృష్ట్యా సిబ్బంది విధి నిర్వహణలో అప్రమత్తంగా ఆరోగ్యంగా ఉండాలని ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలనిఆయన సూచించారు ఈ సమావేశంలో ట్రాఫిక్ అవుట్ పోస్ట్ ఇంచార్జ్ ఏఎస్ఐ రెడ్డప్ప మరియు సిబ్బంది పాల్గొన్నారు.

కూలడానికి సిద్ధంగా ఉన్న విద్యుత్ స్థంభం

విశాలాంధ్ర-రామాపురం : మండలంలోని నీలకంఠరావుపేటలోని మెయిన్ బజార్లో కూలే దానికి సిద్ధంగా ఉన్న విద్యుత్ స్తంభం. అధికారులు మాత్రం పట్టించుకోకపోవడంతో గ్రామ ప్రజలు ఎప్పుడు పడిపోతుందో నని భయ ప్రాంతాలకు గురవుతున్నారు. గాలి వాన వచ్చిందంటే స్తంభం కూలడానికి సిద్ధంగా ఉంది. ఎన్ని మార్లు ట్రాన్స్కో అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని గ్రామస్తులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని కూలడానికి సిద్ధంగా ఉన్న స్తంభాన్ని తొలగించి. కొత్త స్తంభంను ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరారు.

జగన్ రెడ్డి రైతులను నట్టేట ముంచేశారు: బత్యాల

విశాలాంధ్ర -రాజంపేట: ఆంధ్రప్రదేశ్ సైకో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గతంలో నారా చంద్రబాబు నాయుడు రైతుల శ్రేయస్సు కోసం ప్రవేశపెట్టిన పథకాలన్నింటినీ తుంగలోకి తొక్కి వేసి వారిని నట్టేట ముంచేసి రైతులకు తీరని ద్రోహం చేశారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు దుయ్యబట్టారు. ఆదివారం రాజంపేటలో అన్నమయ్య నడియాడిన నేల తాళ్లపాక గ్రామంలో ఆయన రైతులకు అతి పెద్ద పండుగ అయిన ఏరువాక పౌర్ణమి సంబరాలు నిర్వహించి ఎద్దులను, పుడమి తల్లిని పూజించి రైతులతో కలిసి హలంపట్టి పొలం దున్నారు. ఈ సందర్భంగా బత్యాల మాట్లాడుతూ ప్రతి ఏటా జూన్ నెలలో జేష్ఠ మాసంలో వచ్చే పౌర్ణమిని రైతులు అతి పెద్ద పండుగగా నిర్వహించు కుంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తెగ తాగేశారు

- పొంగిన బీర్లు..ఊపేసిన మద్యం- 87 రోజుల్లో రూ,247 కోట్ల మద్యం విక్రయాలు.
- రోజూ సుమారు రూ,3 కోట్ల మద్యం గుట గుట
- తాగేసిన లిక్కర్ 233735 కేసులు.బీర్లు 83478 కేసులు
- కడప కంటే మూడు రెట్లు ఎక్కువ గా ప్రొద్దుటూరు

విశాలాంధ్ర-కడప : వేసవి తాపం తీరాలి, కాయ కష్టం మరిచిపోవాలి, మత్తు దిగి వణుకు రాకుండా చూసుకోవాలి,స్నేహితులతో ఎంజాయ్ చేయాలి సాకులు ఏవైతే నేమి బీర్లు పొందేలా ! మద్యం ఊపేసేలా తెగ తాగేశారు. జిల్లాలో మూడు నెలల్లో మధ్య విక్రయాలు చూస్తే మందుబాబులు జిల్లాకే కిక్కెక్కించేశారు. మూడు నెలలకు ఇంకా నాలుగు రోజులు తక్కువే అని చెప్పాలి. అంటే 87 రోజులకే రూ,287 కోట్ల రూపాయల మద్యం విక్రయాలు కడప జిల్లాలో జరిగాయి. రోజుల ప్రకారం లెక్కిస్తే రోజు రూ,2.87 వేల రూపాయల పైచిలుకు అంటే సుమారు మూడు కోట్ల రూపాయల మద్యం గుటగుట తాగేశారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉంది, కాంట్రాక్టర్లకు బిల్లు రాక కష్టజీవికి పని దొరకడం లేదు, వ్యాపారాలు తగ్గాయి, సామాన్యుడికి కాసుల కష్టాలు తప్పడం లేదనే మాటలు మద్యం విక్రయాల ముందు బలాదూర్ అయ్యాయి. తినడానికి కష్టమేమో కానీ, తాగడానికి ఏ ఢోకా లేదనే రీతిలో జిల్లాలోని మందుబాబులు తెగ తాగేశారు తాగేశారు.

87 రోజుల్లో రూ,2.47 కోట్ల తాగుడు

జిల్లాలో 87 రోజులు అంటే మార్చి ఒకటి నుంచి మే 26వ తేదీ వరకు 2 47 కోట్ల 15 లక్షల 30 వేల 359 రూపాయల విలువ కలిగిన మద్యం విక్రయాలు జరిగారు. కడప ,పొద్దుటూరు డిపోల పరిధిలో ఈ మేరకు విక్రయాలు జరగ్గా కడప కంటే మూడు రెట్లు అధికంగా పొద్దుటూరు డిపో పరిధిలో విక్రయించారు. కడప డిపో పరిధిలో 67 కోట్ల 57 లక్షల 8 వేలా 8 80 రూపాయల మద్యం అమ్మకాలు జరగ్గా ప్రొద్దుటూరు డిపో పరిధిలో 179 కోట్ల 58 లక్షల 21 వేల 479 రూపాయిలు మద్యం విక్రయించారు .రెండు డిపోల పరిధిలో మార్చి నెలలో 86 కోట్ల 58 లక్షల 85 వేలా 80 విక్రయాలు జరిగాయి.ఏప్రిల్ నెలలో 85 కోట్ల 95 లక్షల 90 వేల 990 విక్రయాలు జరగ్గా మే నెల 26వ తేదీ వరకు 74 కోట్ల 60 లక్షల 54 280 రూపాయల మేరకు విక్రయించారు.

3.17 లక్షల కేసు మద్యం గుట గుట

జిల్లాలో ఈ మూడు నెలల కాలంలో 3 లక్షల 17 వేలా 217 కేసుల మద్యము, బీర్లను తాగేశారు .వీటిలో 2లక్షలా 33 వేలా 735 కేసుల ఐ ఎం ఎల్ లిక్కర్ కాగా, 83 478 కేసుల బీర్లు తాగేశారు. జిల్లాలోని కడప డిపో పరిధిలో 40 ప్రభుత్వం మద్యం దుకాణాలు, ప్రొద్దుటూరు పరిధిలో 24 మద్యల దుకాణాలు కలిపి 124 దుకాణాలు ఉన్నాయి.

బీరు బాబులు దిగాలు

వేసవి దంచేస్తోంది .బయటికి వెళ్తే తడి ఆరిపోతుంది. ఇలాంటి సమయంలో చాలామంది బీరు తాగి తాపం తీర్చుకోవాలని అనుకుంటారు. దీంతో వేసవిలో బీర్లకు బాగా డిమాండ్ పెరుగుతుంది. ఈ ఏడాది ఎండ తీవ్రత మరింతగా ఉండడంతో బీర్లకు కూడా డిమాండ్ బాగా ఉంది. అయితే మే నెలలో బీర్లు తగినంతగా బీర్లు సరఫరా కావడంలేదు.దీంతో బీరు బాబులు దిగాలు పడుతున్నారు. ప్రభుత్వం నుంచి ఒకే రకమైన బీరు సరఫరా అవుతుంది. అది కూడా అన్ని షాపులకు తగినంతగా సరఫరా కావడం లేదు .బీర్లు లోడ్ రాగానే రాగానే బ్రాంధీ షాపుల యజమానులు చుట్టుకొని దొరికిన కాడికి తీసుకెళుతున్నట్లు సమాచారం. తగినంత బీరు సరఫరా ఉంటే బీరు ప్రియులు సేవించేవారు. విక్రయాలు కూడా మరింత పెరిగేవి.బీర్ల సరఫరా తగినంత లేని పరిస్థితుల్లో రోహిణీ కార్తి రావడంతో బీరు ప్రియులు తాపం తీర్చుకోవడానికి బీర్లు కోసం మరింత వెంపర్లాడాల్సి వస్తుందేమో!!

బోయపల్లి యువత క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎస్ఐ

విశాలాంధ్ర- కురబలకోట: మండలంలోని కురబలకోట జడ్పీ హైస్కూల్ నందు దిగువ బోయపల్లి యువత ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ను ముదివేడు ఎస్ఐ ముబీన తాజ్ టాస్ వేసి ప్రారంభించారు. అనంతరం ఎస్సై ముబీనా తాజ్ బ్యాట్ పట్టి ఆఫ్ సైడ్ షాట్ కొట్టి మ్యాచ్ ను ప్రారంభించడం జరిగింది. ఉదయం 10 గంటలకు తంబాలపల్లి నియోజకవర్గం లోని నక్కల వారి కోట ముదివేడు పోలీస్ స్టేషన్ జట్టు మొదటగా తలబడ్డాయి. మొదట బ్యాటింగ్ చేసిన పోలీస్ జట్టు 8 ఓవర్లు కు 124 పరుగులు చేసింది అనంతరం బ్యాటింగ్కు దిగిన నక్కల వారి కోట జట్టు కేవలం 44 పరుగులు మాత్రమే చేసి ఓటమి పాలైంది. ఎగువబోయపల్లి , గౌడ సాని పల్లి తలపడగా ఎగుబోయపల్లి విజయం సాధించింది. దిగువబోయపల్లి బి టీం బైసానివారిపల్లి జట్లు తలపడగా దిగువబోయపల్లి బీ టీం విజయం సాధించింది.. ఆఖరి ఓవర్ వరకు సాగిన ఉత్కంఠ మ్యాచ్లో దిగివబోయిపల్లి జట్టు కు సీనియర్ బ్యాట్స్మెన్ శివ విజయాన్ని అందించాడు.. క్రికెట్ మజా ఏమిటో ఈ మ్యాచ్ ద్వారా మరోసారి తెలిసింది.ఎగువ బోయపల్లి బి టీమ్ దిగువబోయపల్లి సి జట్లు తలపడగా ఎగువబోయపల్లి జట్టు విజయం సాధించింది..దీన్నే మీదపల్లి , గుజరాత్ టైటాన్స్ జట్లు పోటీ పడగ దీన్నే మీద పల్లి కట్టుదిట్టమైన బౌలింగ్ చేసి ఘన విజయం సొంతం చేసుకుంది.. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా నిలిచిన ప్లేయర్ కి కెసి రామచంద్ర చేతుల మీదుగా బహుమతిని అందించారు. మ్యాన్ ఆఫ్ థి మ్యాచ్ కు ఎంపికైన నాగార్జున, సుబ్బారెడ్డి, గణేష్ లకు రామూర్తి లకు బహుమతి ని అందచేశారు.ఈ టోర్నమెంట్ లో దిగువ బోయపల్లి యువత ఆర్గనైజింగ్ సభ్యులు పవన్ కుమార్, రామ్మూర్తి, రమేష్, హరి, రెడ్డి నరసింహులు, కనక రెడ్డి, లోకేష్, అశోక్,మణి, జస్వంత్, గంగాధర, లతో పాటు తదితరులు ఉన్నారు..సోమవారం, మంగళవారం ,బుధవారం లలో జరిగే మ్యాచ్ లకు నూతనంగా జట్లను నమోదు చేసుకుని టోర్నమెంట్ లో పాల్గొనవచ్చని ఆర్గనైజింగ్ సభ్యులు తెలిపారు. ఈ అవకాశాన్ని క్రికెట్ ఆడే యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వేడుకగా ఎస్పీ బాలసుబ్రమణ్యం జయంతి వేడుకలు

విశాలాంధ్ర -రాజంపేట: మధురమైన కంఠ స్వరంతో భారతీయ సినీ సంగీతానికి వన్నెతెచ్చిన గొప్ప గాయకుడు, గాన గాంధర్వుడు ఎస్పీ బాలసుబ్రమణ్యం అని రాజంపేట కళాకారులు యూపీ రాయుడు, కళాంజలి అప్పారావు అన్నారు. ఆదివారం ఎస్పీ బాలసుబ్రమణ్యం 77వ జయంతి సందర్భంగా పట్టణ కేంద్రంలోని మున్నూరు మహమ్మద్ భాష స్వగృహంలో ఆయన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్పీ బాలసుబ్రమణ్యం 14 భాషల్లో తన ప్రావీణ్యాన్ని చాటుకోవడం జరిగిందన్నారు. సుమారు 50 వేలకు పైగా పాటలు పాడడం జరిగిందన్నారు. ఆయన భౌతికంగా దూరమైనప్పటికీ ఆయన పాడిన పాటలు చిరిస్తాయిగా నిలిచిపోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జబ్బిరెడ్డి వెంకటరెడ్డి, సునీల్, సుబ్రహ్మణ్యం, మురళి, రెడ్డయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రైలు ప్రమాద బాధితుల వివరాల కోసం తహశీల్దారు ఆరా

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ఒడిశాలోని బాలేశ్వర్ సమీపంలోని బహనాగ్ బజార్ రైల్వేస్టేషన్ వద్ద శుక్రవారం రాత్రి 7 30 గంటల సమయంలో జరిగిన ఘోర రైలు ప్రమాద మృతుల వివరాలు కోసం తాహశీల్దారు బి రామమోహన్ ఎప్పటికప్పుడు సంప్రదిస్తూ ఆరా తీస్తున్నారు.జిల్లా కలెక్టర్ గిరీష, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహమ్మద్ ఖాన్ ఆదేశాల మేరకు రైలు ప్రమాద బాధితుల వివరాల కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారు.ప్రమాదానికి సంబంధించి కోడూరు మండలానికి చెందిన ఏదైనా సమాచారం ఉంటే వెంటనే తాహశీల్దారు కార్యాలయానికి అందించాలని సూచించారు.రైలు ప్రమాదంలో మండల వాసులు ఎవరైనా ఉంటే తక్షణమే వారి కుటుంబ సభ్యులు తాహశీల్దారు కార్యాలయాన్ని సంప్రదించాల న్నారు. రైలు ప్రమాద బాధితుల వివరాలు మానవతా దృక్పథంతో తెలుసుకోవాల్సిన ప్రధాన బాధ్యత మన అందరి పైన ఉందన్నారు.అందరం సమన్వయం చేసుకుంటూ ఎప్పటికప్పుడు సమాచారం పంచుకోవాలన్నారు.

యువకుడు దారుణ హత్య

- పూటుగా మద్యం తాగించి ఆపై బండరాళ్లతో తలపై మోది చంపిన కిరాతకులు
- ఎర్రోళ్లపల్లిలో అలుముకున్న విషాద ఛాయలు

విశాలాంధ్ర-మదనపల్లి : తంబళ్లపల్లి మండలంలో ఓ యువకుడు దారుణ హత్యకు గురవడం స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. ప్రత్యర్థులు పథకం ప్రకారం ఊరి చివర్లలోని వ్యవసాయ పొలానికి తీసుకెళ్లి, పూటుగా మద్యం తాపించి ఆపై నిరాయుధున్ని చేసి బండరాళ్లతో తలపై మోదీ దారుణంగా హత్య చేశారు. చనిపోయాడని నిందితులు వదిలేసి వెళ్లిపోయిన కొద్దిసేపటికే పురుగున ఉన్న వ్యవసాయ పొలాల రైతులు ఘటనా స్థలం వద్దకు చేరుకుని ప్రమాద స్థలాన్ని పరిశీలించగా కొనఊపిరితో ఉన్నట్లు బాధితుని గుర్తించారు. 108కు సమాచారం అందించడంతో వారు హుటాహుటిన క్షతగాత్రుని చికిత్స నిమిత్తం మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించి, ప్రథమ చికిత్సల అనంతరం తిరుపతికి వెళ్లగా రుయాలో బాధితుడు కన్నుమూశాడు. తంబళ్లపల్లె మండలంలో తీవ్ర కలకలం రేపున ఘటనపై పోలీసులు మృతుని కుటుంబ సభ్యుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. అన్నమయ్య జిల్లా, తంబళ్లపల్లి మండలంలోని కోసువారి పల్లి పంచాయతీ, ఎర్రోళ్లపల్లికి చెందిన దంపతులు సురేందర్ రెడ్డి, రాధమ్మల ఒక గాను ఒక కొడుకు ఎర్రం రెడ్డి (30) గ్రామంలోని కూలి పనులు చేసుకుని జీవనం సాగిస్తున్నాడు. తల్లిదండ్రులు బ్రతుకుతెరువు కోసం బెంగళూరుకు వెళ్లి కూలి పనులు చేసుకుంటుండగా ఒంటరిగా ఉంటున్న ఎర్రం రెడ్డిని పాత కక్షల కారణంగా ఇద్దరు యువకులు పథకం ప్రకారం శనివారం అర్ధరాత్రి ఊరికి సమీపంలోని వ్యవసాయ పొలాల వద్దకు తీసుకెళ్లారు. అక్కడ పూటుగా మద్యం తాపించి, ఆపై బండరాళ్లతో తలపై దారుణంగా కొట్టి చంపారు. హత్య అనంతరం చనిపోయాడని వదిలేసి వెళ్లిపోయిన నిందితులు పెనుగులాట సమయంలో శబ్దాలు విన్న పురుగు పొలాల రైతులు అక్కడికి వెళ్లి పరిశీలించగా రక్తపు మడుగులో కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్న ఎర్రం రెడ్డిని చూసి వెంటనే 108కు సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న 108 సిబ్బంది క్షతగాత్రున్ని చికిత్స నిమిత్తం హుటాహుటిన మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆసుపత్రి అత్యవసర విభాగం వైద్యులు ఎర్రం రెడ్డికి మెరుగైన వైద్య చికితలు అందించినప్పటికీ పరిస్థితి మరింత విషమించడంతో డాక్టర్లు వెంటనే తిరుపతి రుయాకు రిఫర్ చేశారు. కుటుంబీకులు అతన్ని రుయా ఆసుపత్రికి తరలించగా ఆసుపత్రిలో చేరిన నిమిషాల వ్యవధిలోనే కన్నుమూశాడు. ఎర్రం రెడ్డి హత్య ఉదంతం దావానలంలా వ్యాపించడంతో తంబళ్లపల్లి పోలీసులు మదనపల్లి డీఎస్పీ కేస్ అప్ప సంఘటన స్థలానికి చేరుకుని ఘటన గల కారణాలపై గ్రామంలో ఆరా తీశారు. ఎర్రం రెడ్డికి మద్యం తాపించి ఇద్దరు యువకులు ఈ ఘాతుకానికి పాల్పడ్డట్టు నిర్ధారణకు వచ్చారు. ఎర్రం రెడ్డి హత్య ఘటనపై కేసు నమోదు చేసి, నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

ఎర్రోళ్లపల్లిలో అలుముకున్న విషాదం

ఎర్రం రెడ్డి హత్య ఉదంతం ఆదివారం ఉదయం వెలుగులోకి రావడంతో ఎర్రోళ్లపల్లిలో విషాదం అలుముకుంది. మృతుని కుటుంబీకులు బంధువులు ఎర్రోళ్లపల్లికి చేరుకోవడంతో వారీ ఆర్తనాధాలు మిన్నంటాయి. వారిని ఓదార్చడం ఎవరి తరం కాలేదు.

నిందితులను ఎంతటి వారైనా వదిలిపెట్టం: డీఎస్పి

నిందితులు ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని మదనపల్లి డిఎస్పి కేశప్ప స్పష్టం చేశారు. తంబళ్లపల్లి మండలం కోసువారి పల్లి పంచాయితీ, ఎర్రోళ్లపల్లిలో ఎర్రం రెడ్డి దారుణ హత్యకు గురైన సమాచారం తెలియగానే మదనపల్లి డీఎస్పీ కేసప్ప తంబాలపల్లి పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని ఆదివారం హత్య జరిగిన ప్రదేశాన్ని పరిశీలించారు. హత్య జరగడానికి గల కారణాలపై ఆరా తీసి స్థానికులను విచారించారు. ఇద్దరు యువకుల పాత్ర ఉన్నట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నామని వారిని త్వరలోనే పట్టుకుని, విచారణ చేస్తే హత్యకు గల కారణాలు వెలుగులోకి వస్తాయని చెప్పారు. నిధితులు ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రసక్తి లేదని డీఎస్పీ స్పష్టం చేశారు.

భవిష్యత్తుకు భరోసా'

- భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో మేనిఫెస్టో
- 18 నుంచి 59 ఏళ్ల వయసున్న మహిళలకు నెలకు రూ.1500 చొప్పున ఖాతాల్లో వేస్తాం
- ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు జిల్లా పరిధిలో ఉచిత ప్రయాణ సదుపాయం
- ప్రతి ఇంటికి ఏడాదికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు
- మహిళల కోసం 'మహాశక్తి' కార్యక్రమం
- యువగళం నిధి కింద ప్రతి నిరుద్యోగికి నెలకు రూ.3వేలు చొప్పున ఇస్తాం
- యువతకు ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత తెలుగుదేశం పార్టీదే
- బీసీలకు రక్షణ చట్టం
- టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి కిషోర్ కుమార్ రెడ్డి వెల్లడి

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు మహానాడు వేదికగా టిడిపి జాతీయ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి, ప్రధాన ప్రతిపక్షనేత చంద్రబాబు నాయుడు కీలక ప్రకటన చేశారని 2024 ఎన్నికల్లో కచ్చితంగా విజయం సాధించాలన్న లక్ష్యంతో మిని మ్యానిఫెస్ట్ ని విడుదల చేశారనితెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఐదుకోట్ల ఆంధ్రుల భవిష్యత్తు,భావితరాలకు మార్గదర్శకాలు చూపిస్తూ నిరుద్యోగులకు, మహిళలకు, రైతులకు పెద్దపేట వేయాలన్నదే తెలుగుదేశంపార్టీ లక్ష్యమని అన్నారు.తెలుగుదేశం పార్టీకి ఆది నుంచి కూడా రాష్ట్రంలో బిసిలు అండగా ఉన్నారని బీసీలకు కూడా ఈ మ్యానిఫెస్టోలో స్థానం కల్పించి రక్షణచట్టం తీసుకోవస్తానన్నారని రాజమండ్రిలో రాజకీయ శంఖారావం పూరించారిని అన్నారు. 'భవిష్యత్తుకు గ్యారెంటీ' పేరుతో ఎన్నికల మేనిఫెస్టోను ప్రకటిస్తూ 18 నుంచి 59 ఏళ్ల వయసున్న మహిళలకు నెలకు రూ.1500 చొప్పున ఖాతాల్లో వేస్తామన్నారని అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదగడానికి 'మహాశక్తి' కార్యక్రమం తెస్తూ, ప్రతి మహిళకు ఆడబిడ్డ నిధి కింద ఏడాదికి రూ.15వేలు ఇస్తామన్నారని ఇంట్లో ఎంత మంది మహిళలు ఉంటే అంతమందికీ ఈ పథకం వర్తిస్తుందని స్పష్టం చేశారు. దీపం పథకం కింద ప్రతి ఇంటికి ఏడాదికి 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తామని హామీ ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు జిల్లా పరిధిలో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పిస్తా మన్నారని అన్నారు. యువగళం నిధి కింద ప్రతి నిరుద్యోగికి నెలకు రూ 3వేలు చొప్పున యువతకు ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత తెలుగుదేశం పార్టీ తీసుకుంటుం దన్నారు.రాష్ట్రంలో డ్రగ్స్,గంజాయి, మహిళలపై అత్యాచారాలు పెరిగిపోతు న్నాయని ఇలాంటి ఘటనల్ని ప్రభుత్వం అడ్డుకోవడంలో విఫలమైందని అన్నారు.ప్రగతిసాధించడం అంటే ప్రజల్ని వేధించడం కాదని,పరిశ్రమల్ని తీసుకొరావడం అంటే ఉన్నపరిశ్రమల్ని తరిమేయడం కాదని,నిర్మించడంఅంటే కూల్చడం కాదని,పని చేయడమంటే అభివృద్ధిని అడ్డుకోవడం కాదనిఅన్నారు. జగన్మోహన్ రెడ్డి అసమర్థ పాలనతో రాష్ట్రం అప్పుల పాలైందని ఆదాయం సృష్టించడం చేతగాని ముఖ్యమంత్రికి పరిపాలించే అర్హతలేదని అన్నారు.తెలుగుదేశంపార్టీ యువనేత నారాలోకేష్ పాదయాత్ర కు వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక అడుగడుగునా పోలీసుల్ని అడ్డం పెట్టుకొని అడ్డుకుంటున్నారనిమీరుఎన్ని అడ్డంకులు సృష్టించినా యువ గళం పాదయాత్ర ఆగదని నాలుగువేలకిలోమీటర్లు,నాలుగు వందల రోజులు కొనసాగుతుందని అన్నారు.రాష్ట్రంలో పేదరికం లేనివాళ్లుగా చూడటమే నారా చంద్రబాబు నాయుడు లక్ష్యమని అందుకే యువత,రైతులు మహిళలు,బిసిలకు మొదటి మేనిఫెస్టోలోనే పెద్దపీట వేశారన్నారు.